అవనిగడ్డలోని గాంధీక్షేత్రంలో ఆదివారం నిర్వహించిన కృష్ణా జిల్లా రచయితల 16వ మహా సభల్లో అప్పాజోశ్యుల సత్యనారాయణకు మండలి వెంకటకృష్ణారావు భాషా సేవా పురస్కారం అందిస్తున్న ఎమ్మెల్యే బుద్ధప్రసాద్, చిత్రంలో జస్టిన్ శంకరనారాయణ, యార్లగడ్డ లక్ష్మీప్రసాద్ తదితరులు
– న్యూస్‌టుడే, అవనిగడ్డ

నిర్లక్ష్యం వేళ్లూనుకుంటోంది..!

సింగ్‌నగర్ పైవంతెన రక్షణ గోడలు, దిమ్మెలపై మర్రి చెట్లు వేళ్లూనుకుంటున్నాయి. పైవంతెనకు రెండు వైపులా మొక్కలు మొలిచి చెట్లవుతున్నా అధికారులు నిర్లక్ష్యంగా వదిలేస్తున్నారు. వేర్లు చొచ్చుకుపోయి గోడలు బీటలు వారి వంతెన

దెబ్బతినే అవకాశం ఉంది. తక్షణమే సంబంధిత అధికారులు స్పందించి పైవంతెనపై చెట్లను తొలగించాలని పలువురు కోరుతున్నారు.
- ఈనాడు, అమరావతి

సమన్వయంతో సాగుదాం... అమ్మ సేవలో తరిద్దాం...

కెనాల్‌రోడ్డులోని వినాయకుని గుడి వద్ద స్వాగత ద్వారం

దసరా శరన్నవరాత్రి ఉత్సవాలను ఎటు వంటి లోటుపాట్లకు తావులేకుండా ఈసారి పోలీసు, రెవెన్యూ, దేవాదాయ శాఖల సిబ్బంది సమన్వయంతో పనిచేసేలా ప్రణాళిక రూపొందించామని, సామాన్య భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నామని విజయవాడ పోలీసు కమిషనర్ రాజశేఖర్‌బాబు, కలెక్టర్ సృజన చెప్పారు. ఆదివారం కమిషనర్ కార్యాలయంలో ఈవో రామరావుతో కలిసి వారు సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. మీడియా ప్రతినిధుల సూచనలు తీసుకున్నారు.
- ఈనాడు, అమరావతి

ఉత్సవాల బందోబస్తుకు వినియోగించనున్న పోలీసులు

5,200

సీసీ కెమెరాలు: 500
డ్రోన్లు: 8 సెక్టార్లు: 36
ఇందులో లా అండ్ ఆర్డర్ సెక్టార్లు: 25
ట్రాఫిక్ సెక్టార్లు: 11
కంపార్టుమెంట్లు: 35
పార్కింగ్ ప్రదేశాలు: 17

లోటుపాట్లు సరిదిద్దుకుని..

- గతేడాది కంటే ఈసారి భక్తుల సంఖ్య అధికంగా ఉండే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో గతంలో ఉత్సవాల సందర్భంగా తలెత్తిన లోటుపాట్లను సరిదిద్దుకుని ముందుకు సాగుతున్నాం. యూనిఫామ్‌లో ఉన్న పోలీసు అధికారులు, సిబ్బంది దర్శనానికి అనుమతించడం లేదు. పోలీసు, రెవెన్యూ, దేవాదాయశాఖ అధికారులు, సిబ్బంది మధ్య ఈసారి సమన్వయం ఉండేలా అన్ని చర్యలు తీసుకున్నాం.
- బందోబస్తు నిమిత్తం అన్ని ప్రాంతాలను 36 సెక్టార్లుగా విభజించాం. ఇందులో లా అండ్ ఆర్డర్ సెక్టార్లు 25 ఉన్నాయి. వీటిలో మూడు శాఖల సిబ్బంది ప్రతి షిఫ్టులో విధుల్లో ఉండేలా చూస్తాం.
- వీఐపీలు ఈసారి కొండపైకి తమ వాహనాలు తీసుకుపోకుండా పున్నమి ఘాట్ వరకే అనుమతిస్తాం. అక్కడి నుంచి దేవస్థానం వాహనాల్లోనే వచ్చేలా చూడాలని భావిస్తున్నాం. దీనిపై దేవాదాయ శాఖ మంత్రితో మాట్లాడి నిర్ణయం తీసుకుంటాం.
- ఎటువంటి టిక్కెట్లు లేకుండా రాజమార్గంలో చాలా మంది అమ్మవారి దర్శనం చేసుకుంటున్నారన్న విమర్శలు ఉన్నాయి. దీనికి అడ్డుకట్ట వేసి వీవీఐపీ పాసులు జారీ చేస్తాం. దీని కోసం మొబైల్ యాప్ కూడా రూపొందించాం. దీనికి ప్రభుత్వ ఆమోదం తీసుకోవాల్సి ఉంది.
- ట్రాఫిక్ రద్దీని నియంత్రణకు ఈసారి పశ్చిమ బైపాస్‌ను కూడా ఉపయోగించుకోవాలన్న ఆలోచన ఉంద'ని సీపీ రాజశేఖర్‌బాబు వివరించారు.

- సామాన్య భక్తులకు ఇబ్బందుల్లేకుండా చర్యలు
- ఈసారి రాజమార్గం దర్శనాలకు అడ్డుకట్ట
- అమ్మవారి ఉత్సవాల ఏర్పాట్లపై సీపీ, కలెక్టర్

కెనాల్‌రోడ్డులో క్యూలైన్లు సిద్ధం

కృష్ణవేణి ఘాట్‌లో స్నానాలు, దుస్తులు మార్చుకునేందుకు ఏర్పాట్లు

మాట్లాడుతున్న సీపీ రాజశేఖర్‌బాబు. చిత్రంలో డీసీపీ గౌతమిశాలి, కలెక్టర్ సృజన, ఈవో రామారావు

భక్తుల రద్దీకి తగ్గట్లుగా ఏర్పాట్లు

జిల్లా కలెక్టర్ సృజన మాట్లాడుతూ.. 'గత అనుభవాలను దృష్టిలో పెట్టుకుని భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా త్వరితగతిన అమ్మవారి దర్శనం జరిపించేలా ఏర్పాట్లు చేస్తున్నాం. సామాన్య భక్తులకు సంతృప్తికరంగా ఉండేలా అమ్మవారి దర్శనం కల్పించాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్నాం. రద్దీని దృష్టిలో పెట్టుకొని క్యూలైన్లు, స్నానఘాట్‌లు, మరుగుదొడ్ల ఏర్పాటుతో పాటు నిరంతరం తాగునీటి సరఫరా, పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టాం. క్యూలైన్లలో వేచి ఉండే భక్తులకు అమ్మవారి దర్శనం త్వరితగతిన అయ్యేలా దృష్టి పెట్టాం. భక్తుల సౌకర్యార్థం లగేజీ, చెప్పులు భద్రపరుచుకునేందుకు 30 క్లాక్ రూములను ఏర్పాటు చేస్తున్నాం. దర్శనానికి విచ్చేసే వీఐపీ, వీవీఐపీలు, ప్రజాప్రతినిధుల కోసం ప్రత్యేక సమయాన్ని కేటాయించామ'ని చెప్పారు.

దసరా వేళ.. బదిలీల గోల

- గత ఏడాది ఇదే తీరుతో గందరగోళం
- పండగ ముందు భారీగా సిబ్బంది కదలిక

ఈనాడు, అమరావతి

దుర్గగుడి దసరా ఉత్సవాలను ఈ ఏడాది రాష్ట్ర పండుగగా అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించాలని ప్రభుత్వం భావిస్తోంది. ఉత్సవాల నిర్వహణ విషయంలో ఎక్కడా రాజీపడకుండా భారీగా ఏర్పాట్లు చేస్తున్నారు. ఏర్పాట్లు చివరి దశకు చేరిన ఈ సమయంలో ఆలయంలోని కీలక విభాగాల్లోని 18 మంది సిబ్బందిని దుర్గగుడి నుంచి రాష్ట్రంలోని వివిధ దేవస్థానాలకు బదిలీ చేశారు. ఇంజినీరింగ్, పరిపాలన సహా అన్ని విభాగాల్లోనూ వీరు అత్యంత కీలకంగా దసరా ఉత్సవాల ఏర్పాట్లలో పాల్గొంటున్న వారే. ఇంత హడావుడిగా వీరిని ఇక్కడి నుంచి పంపించాల్సిన అవసరం ఏముందనేది ప్రశ్నార్థకంగా మారింది. గత ఏడాది కూడా సరిగ్గా ఇలాగే దసరాకు ముందు ఆలయ ఈవోను బదిలీ చేయడంతో నిర్వహణలో అనేక ఇబ్బందులు, గందరగోళ పరిస్థితులు నెలకొన్నాయి.

విజయవాడ దుర్గగుడిలో జరిగే తొమ్మిది రోజుల దసరా వేడుకలకు దేశవిదేశాల నుంచి 13-15లక్షల మంది భక్తులు తరలివస్తారు. ప్రతి రోజూ లక్షల మంది భక్తులు తరలివచ్చి అమ్మవారిని దర్శించుకుంటారు. భక్తుల దర్శనాలకు క్యూలైన్ల దగ్గర నుంచి లక్షల సంఖ్యలో లడ్డూ ప్రసాదం తయారీ, అన్నదానం, కేశఖండనశాల, ఘాట్లు, అమ్మవారి నిత్య అలంకారాలు, ప్రముఖులకు దర్శన ఏర్పాట్లు.. ఇలా ఉద్యోగులు విధుల్లో తలమునకలై ఉంటారు. ఉత్సవాలకు నెల రోజుల ముందు నుంచి నిర్వహణ ఏర్పాట్లు చేస్తున్నారు. ఇలాంటి సమయంలో ఆలయంలోని కీలక విభాగాల్లో ఉన్న పాత సిబ్బందిని భారీగా ఇక్కడి నుంచి పంపించేసి కొత్తగా ఎక్కడెక్కడి నుంచో తీసుకొచ్చి వేడుకలను నిర్వహించడం.. కత్తిమీద సాములాంటిదే. అయినా దేవాదాయ శాఖ అధికారులు ఏటా ఇదే పొరపాటు చేస్తున్నారు. గతేడాది దసరా వేడుకల ఏర్పాట్లలో తలమునకలై ఉండగా ఈవో భ్రమరాంబను బదిలీ చేశారు. కొత్తగా వచ్చిన ఈవోకు అసలు ఇక్కడ ఏం జరుగుతోందనేది తెలిసేలోగానే వేడుకలు ముగిసిపోయాయి. భక్తులు అనేక ఇబ్బందులు పడాల్సి వచ్చింది. దర్శనాలకు గంటల తరబడి క్యూలైన్లలో నిలిచిపోవడం, ప్రసాదాలు, అన్నదానం సహా ఏవీ సరిగా జరగలేదు. కనీసం ఏర్పాట్లు కూడా సరిగా చేయలేదంటూ భక్తుల నుంచి తీవ్ర విమర్శలు వెల్లువెత్తాయి.

ఎందుకింత హడావుడి..

దుర్గగుడిలో పనిచేసే ఈఈ, ఏఈ, ఏఈవో, సీనియర్ అసిస్టెంట్, జూనియర్ అసిస్టెంట్లను బదిలీ చేస్తూ ఈ నెల 22న దేవాదాయశాఖ కమిషనర్ ఉత్తర్వులు జారీ చేశారు. దసరా నేపథ్యంలో వీరి సేవలు దుర్గగుడిలో అవసరమున్నాయని, ఉత్సవాల తర్వాత రిలీవ్ చేస్తామంటూ ఈవో కార్యాలయం నుంచి విజ్ఞప్తి చేస్తూ లేఖను సైతం పంపించారు. కానీ ఈ నెల 28న వరుసగా ఒకదాని వెంట మరొకటి రెండు ఉత్తర్వులను దేవాదాయశాఖ కమిషనర్ కార్యాలయం విడుదల చేసింది. బదిలీ చేసిన సిబ్బందిని వెంటనే రిలీవ్ చేసి పంపించేయాలంటూ ఒక దానిలో సూచించారు. ఈ సిబ్బంది సేవలు దసరా ఉత్సవాలకు అక్టోబరు 3 నుంచి 12 వరకు డిప్యుటేషన్‌పై వాడుకోవచ్చని మరో దానిలో సూచించారు. దీనివల్ల రిలీవ్ చేసి పంపించేసిన సిబ్బంది.. ఆయా ఆలయాలకు వెళ్లిపోయి.. నాలుగు రోజుల తర్వాత మళ్లీ వచ్చి డిప్యుటేషన్‌పై ఉత్సవాల్లో విధులు నిర్వహించాల్సి ఉంటుంది. ఉత్సవాల ఏర్పాట్లు కీలక దశలో ఉన్న ఈ సమయంలోనే సిబ్బంది అవసరం ఎక్కువ ఉంటుంది. అలాంటిది పనులు జరుగుతున్నప్పుడు పంపించేసి.. తర్వాత మళ్లీ రప్పించమంటూ ఎందుకు, ఈ నాలుగు రోజుల వ్యవధి కోసం హడావుడిగా ఎందుకు ఆదేశాలు జారీ చేశారనేది అధికారులకే తెలియాలి. ప్రస్తుతం వీరందరినీ దుర్గగుడి నుంచి రిలీవ్ చేసి పంపించేశారు. పనులను పర్యవేక్షించే ఒత్తిడి ఆలయంలోని మిగతా సిబ్బందిపై ప్రస్తుతం పడింది.



1.09లక్షల మంది..
రూ.173.69 కోట్లు

- 90శాతం ఖాతాల్లో పడిన పరిహారం
- 10 శాతం మందికి బ్యాంకుల్లో సమస్య
- నేడు అవన్నీ పరిష్కరించి.. నగదు జమ

ఈనాడు డిజిటల్, అమరావతి: 'విజయవాడ ముంపు ప్రభావిత ప్రాంతాల్లోని 1.09 లక్షల మంది బాధితుల ఖాతాల్లో రూ.173.69 కోట్లు జమయ్యాయి. దీంతో 90 శాతం పరిహారం అందించడం పూర్తయింది. మిగిలిన 10 శాతం మంది బ్యాంకు ఖాతాల్లో సమస్యలు ఉన్నాయి. వారికి సోమవారం నగరపాలక సంస్థ అధికారులు బ్యాంకులకు వెళ్లి సమస్యలు పరిష్కరించి పరిహారం అందేలా కృషి చేస్తారు' అని కలెక్టర్ జి.సృజన వెల్లడించారు. 'ముంపు ప్రభావిత ప్రాంతాల్లోని ప్రతి బాధిత కుటుంబానికి ప్రభుత్వపరంగా కచ్చితంగా ఆర్థిక సహాయం అందుతుంది. ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. మరో 8వేల మంది ఖాతాలకు సోమవారం డీబీటీ ద్వారా ఖాతాల్లో పరిహారం అందనుంది. ఇంకా 4,315 బాధిత కుటుంబాలకు సంబంధించిన బ్యాంకు ఖాతాల్లో సమస్యలు ఉన్నాయి. సమస్యలున్న వరద బాధితులు తమ ఖాతాలను సోమవారం సరిచేసుకుంటే సాయంత్రానికి పరిహారం జమవుతుంది. ఏ ఒక్క బాధితుడూ ఆందోళన చెందాల్సిన పనిలేదు. నష్టపోయిన ప్రతి కుటుంబానికీ తప్పనిసరిగా పరిహారం అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది. ఇప్పటివరకు నగరంలో ముంపునకు గురైన ఇళ్లకు సంబంధించి 75,427 కుటుంబాలకు, 3,149 మంది ఆటోవాలాలకు, 30,722 మంది ద్విచక్ర వాహనదారులకు, 431 తోపుడు బండ్లకు పరిహారం అందించామని' కలెక్టర్ వెల్లడించారు.

అసంపూర్తి వంతెన.. వరదాస్తే వేదన

- వారధి అనుసంధాన రహదారి ధ్వంసం
- ప్రమాదకరంగా ప్రయాణికుల రాకపోకలు
- ప్రజాప్రతినిధులు స్పందిస్తేనే పరిష్కారం

నందిగామ, న్యూస్‌టుడే

దామూలూరు వద్ద వైరా ఏటిపై ఏడేళ్ల కిందట నిర్మించిన వంతెనకు అప్రోచ్‌లు నిర్మాణానికి నోచుకోలేదు. ఇటీవల వరదలకు వంతెన అనుసంధాన ఆర్‌అండ్‌బీ రహదారికి మూడు చోట్ల భారీ గండ్లు పడ్డాయి. వాహనాలు, ప్రజలు రాకపోకలు సాగించడానికి ఇబ్బందులు పడుతున్నారు. వరద ఉద్ధృతికి సగం రోడ్డు కొట్టుకుపోగా.. మిగిలిన రహదారిపై వాహనదారులు ప్రమాదకర స్థితిలో ప్రయాణం సాగిస్తున్నారు. నెల రోజులు అవుతున్నా రోడ్డును పూర్తి స్థాయిలో పునరుద్ధరించలేదు.

అప్రోచ్ రోడ్లు లేని వంతెన

రెండు రాష్ట్రాలకు వారధి

నందిగామ, జగ్గయ్యపేట నియోజకవర్గాల్లో వత్సవాయి - చెవిటికల్లు రోడ్డు కీలకమైనది. 4 మండలాల మీదుగా వెళ్తున్న రహదారి ఏపీ, తెలంగాణ రాష్ట్రాలకు వారధి. వేల సంఖ్యలో వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయి. పొలాలకు రైతులు, కూలీలు వెళ్లి వస్తుంటారు. వరదలకు పలు ప్రాంతాల్లో ఆర్‌అండ్‌బీ రోడ్డు ధ్వంసమైంది. ఆ శాఖ అధికారులు మట్టి పోయించి తాత్కాలిక ఏర్పాట్లు చేశారు. పెద్ద వాహనాలు వెళ్లని పరిస్థితి. ముఖ్యంగా అన్నదాతలు నరకయాతన అనుభవిస్తున్నారు.

దామూలూరు వద్ద ఆర్‌అండ్‌బీ రోడ్డుపై గండ్లు పడి ప్రమాదకరంగా..

వరదకు సగంపైన కొట్టుకుపోయిన చెవిటికల్లు రహదారి

2017లోనే నిర్మించినా..

వత్సవాయి-చెవిటికల్లు రోడ్డులో వీరులపాడు మండలం జమ్మవరం నుంచి నందిగామ మండలం కొణతమాత్మకూరు వరకు రోడ్డు, వంతెనకు అప్రోచ్ నిర్మాణానికి న్యూ డెవలప్‌మెంట్ బ్యాంకు నుంచి 2021లోనే రూ.30 కోట్లు మంజూరు చేశారు. వైకాపా ప్రభుత్వంలో జమ్మవరం వైపు నుంచి కొంతమేర రోడ్డు నిర్మించి బిల్లులు రాలేదని గుత్తేదారు పనులు ఆపేశారు. వంతెనకు అప్రోచ్‌లు నిర్మించలేదు. వారధి 2017లోనే నిర్మించినా నేటికీ అందుబాటులోకి రాలేదు. వైరా ఏటికి వరద వస్తే రాకపోకలు ఆగిపోతున్నాయి. ఏటిపై గతంలో ఉన్న లోలెవల్ చప్టా కూడా ధ్వంసమైంది.

నిబంధనలు అడ్డు

గండి పడిన ఆర్‌అండ్‌బీ రోడ్డు మరమ్మతులకు నిధులు మంజూరు చేయడానికి నిబంధనలు అడ్డు పడుతున్నాయి. గతంలోనే రోడ్డు నిర్మాణానికి నిధులు కేటాయించారు. గుత్తేదారు పనులు చేయలేదు. ఇప్పుడు గండ్లు పూడ్చడానికి నిధులు ఇవ్వలేని పరిస్థితి నెలకొంది. వంతెనకు అప్రోచ్, రహదారి నిర్మాణానికి ఎంపీ శివనాథ్, ఎమ్మెల్యేలు తాతయ్య, సౌమ్య చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. దీనిపై ఆర్‌అండ్‌బీ డీఈ పరశురాముడు మాట్లాడుతూ.. 'నిధులు రాగానే పనులు ప్రారంభిస్తాం. ప్రస్తుతానికి తాత్కాలిక పనులు చేయిస్తున్నాం.'

అధికారులతో మాట్లాడతా

దామూలూరు వద్ద ఆర్‌అండ్‌బీ రోడ్డుకు మరమ్మతులు, వంతెనకు అప్రోచ్ నిర్మాణానికి కృషి చేస్తా. అధికారులతో మాట్లాడతా. గతంలో రోడ్డు నిర్మాణానికి నిధుల మంజూరుతో ఇప్పుడు మరమ్మతులకు నిబంధనలు అడ్డొస్తున్నాయి.
– శ్రీరాం తాతయ్య, ఎమ్మెల్యే

అమ్మా.. మేమేం పాపం చేశాం

- ఇద్దరు పిల్లలతో కాలువలోకి దూకిన తల్లి
- నాలుగు నెలల చిన్నారి మృతి
- మిగిలిన ఇద్దరు గల్లంతు

కుమార్తె జాస్వితో తల్లి సుధారాణి

పసివాళ్లు... నీటిలో పడి ఎలా విలవిల్లాడిపోయారో..! ఊపిరి ఆడక ఎంత ఉక్కిరిబిక్కిరి అయ్యారో...అభం శుభం తెలియని పిల్లలు తల్లిదండ్రుల కోపతాపాలకు ఆగమయ్యారు. ఈ హృదయవిదారక ఘటన విజయవాడలో చోటుచేసుకుంది.

పోలీసుల వివరాల ప్రకారం.. కుటుంబ కలహాల నేపథ్యంలో ముక్కుపచ్చలారని ఇద్దరు పిల్లలతో సహా తల్లి బందరు కాలువలో దూకింది. నాలుగు నెలల చిన్నారి మృతి చెందగా.. మిగిలిన ఇద్దరు గల్లంతయ్యారు.

ఎన్డీఆర్ఎఫ్ బృందాల గాలింపు చర్యలు

ఆ తల్లి ఇద్దరు ఆడ పిల్లలకు జన్మనిచ్చింది. నవమాసాలు మోసి కని పెంచింది. అల్లారుముద్దుగా చూసుకుంది. కంటికి రెప్పలా కాపాడుకుంది. వారే తన సర్వస్వం అనుకుంది. ఇంటికి వెలుగుగా భావించింది. పిల్లలతో సంతోషంగా గడుపుతున్న వేళ భార్యాభర్తల మధ్య కుటుంబ కలహాలు రేగాయి. క్షణికావేశంలో చేయరాని తప్పు చేసిందా తల్లి. చిన్నారులతో సహా తానూ నీటిలోకి దూకేసింది. 'పాప'ం గుంటూరు శారదా కాలనీలో నివాసం ఉంటున్న టి. తిరుపతిరావు రోజువారీ పనులకు వెళ్తూ కుటుంబాన్ని పోషిస్తున్నారు. అతనికి భార్య సుధారాణి(23), కుమార్తెలు జాస్వి (18 నెలలు), భ్లేసి (4 నెలలు) ఉన్నారు. శనివారం భార్యాభర్తల మధ్య గొడవ జరిగింది. ఆదివారం ఉదయం తిరుపతిరావు తన భార్య, పిల్లలతో కలిసి విజయవాడ కృష్ణలంక కళానగర్‌లో ఉంటున్న తన సోదరుడు కోటేశ్వరరావు ఇంటికి వచ్చారు. కృష్ణలంకలో మళ్లీ ఇద్దరి మధ్య గొడవ జరిగింది. తరువాత తిరుపతిరావు బయటకు వెళ్లగా, సుధారాణి ఇద్దరు చిన్నారులను తీసుకొని స్కూబ్రిడ్జి వద్దకు చేరుకుంది. ముందు పిల్లలను బందరు కాలువలో పడేసి తానూ దూకేసింది. గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. పటమట సీఐ పవన్ కిషోర్ సిబ్బందితో సహా వచ్చి భ్లేసి(4 నెలలు)ని వెలికితీశారు. వెంటనే ఆసుపత్రికి తరలించగా.. అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. గల్లంతైన మిగిలిన ఇద్దరి కోసం ఎన్డీఆర్ఎఫ్ బృందాలు రాత్రి వరకు గాలించాయి.
- పటమట (విజయవాడ), న్యూస్‌టుడే

(c) eenadu

మూణ్నాళ్లకే ముచ్చటే..!

రోడ్డు పక్కన పరిచిన పేవర్ బ్రిక్స్ కుంగిపోయి, చెదిరిపోయాయిలా..

విద్యుత్తు తీగలు, దిమ్మెలు ఉంచేసి పనులు..

విజయవాడ ఏపీఐఐసీ కాలనీ నుంచి ఆయుష్ ఆసుపత్రి వరకు హైటెన్షన్ రోడ్డులో ఇరువైపులా అంచుల్లో పేవర్ బ్రిక్స్ వేశారు. కొద్దిరోజులకే అవి చెదిరిపోయాయి. చాలా చోట్ల ఇటుకలు కుంగిపోయాయి. అంచులు దెబ్బతిన్నాయి. విద్యుత్తు తీగలు, దిమ్మెలు తొలగించకుండా పనులు చేయడంతో.. అవి ప్రమాదకరంగా మారాయి.

- ఈనాడు, అమరావతి

ఆరోగ్యకర హృదయంతో ఆనందమయ జీవితం

జెండా ఊపి 5కే వాకథాన్‌ను ప్రారంభిస్తున్న డీసీపీ కృష్ణమూర్తినాయుడు, డాక్టర్ పూర్ణానంద్, చిత్రంలో అతిథులు, ప్రదర్శనలో యువత

విజయవాడ క్రీడలు, న్యూస్‌టుడే: ఆరోగ్యకర గుండెతో ఆనందమయ జీవితం సాధ్యమని డీసీపీ ఎం.కృష్ణమూర్తినాయుడు అన్నారు. ఆదివారం వరల్డ్ హార్ట్ డే సందర్భంగా కార్డియలాజికల్ సొసైటీ ఆఫ్ ఇండియా(సీఎస్ఐ) ఏపీ ఛాప్టర్ ఆధ్వర్యంలో బీఆర్టీఎస్ రోడ్డులో శారద కళాశాల వద్ద వాక్ ఫర్ హార్ట్.. లవ్ యు ఆంధ్రప్రదేశ్.. 5కే వాకథాన్‌ను ముఖ్యఅతిథి పాల్గొన్న ఆయన జెండా ఊపి ప్రారంభించారు. కృష్ణమూర్తినాయకుడు మాట్లాడుతూ హృదయ సంబంధ వ్యాధులు, ఆరోగ్య పరిరక్షణ గురించి ప్రజలకు అవగాహన కల్పించేందుకు సీఎస్ఐ ఏపీ ఛాప్టర్ వారికి అభినందనలు తెలిపారు. గౌరవ అతిథిగా హాజరైన ప్రముఖ హృద్రోగ వైద్య నిపుణుడు డాక్టర్ పి.రమేష్‌బాబు మాట్లాడుతూ హృదయ సంరక్షణ కోసం సమతుల ఆహారం, సక్రమమైన జీవన విధానం, తగినంత శారీరక శ్రమ తప్పని సరి అన్నారు. గుండె జబ్బుల ప్రమాదాన్ని ముందుగానే గుర్తించే వైద్య పరిజ్ఞానం అందుబాటులో వచ్చిందని, గుండెపోటు వచ్చిన తొలి గంటలోనే చికిత్స అందిస్తే ప్రాణాపాయాన్ని తప్పించవచ్చని వివరించారు. ఛాప్టర్ కోశాధికారి డాక్టర్ ఎ.పూర్ణానంద్ మాట్లాడుతూ హృద్రోగాల బారిన పడకుండా ఉండాలంటే క్రమం తప్పకుండా వ్యాయామం చేయాలని, ధూమపానం, మద్యపానం వంటి దుర లవాట్లకు దూరంగా ఉండాలన్నారు. సీఎస్ఐ ఏపీ ఛాప్టర్ ఉపాధ్యక్షుడు డాక్టర్ జె.శ్రీమన్నారాయణ, వాకర్స్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ గవర్నర్ చిన్నం రామకృష్ణ, పలువురు వైద్యులు, వైద్య, నర్సింగ్ సిబ్బంది, వైద్య, నర్సింగ్ విద్యార్థులు, వాకర్స్ ఇంటర్నేషనల్ సభ్యులు, నగర పౌరులు పాల్గొన్నారు.

3 నుంచి జాతీయ స్థాయి బ్యాడ్మింటన్ టోర్నీ

విజయవాడ క్రీడలు, న్యూస్‌టుడే: నగరంలోని సీహెచ్ఆర్‌కే వీఎంసీ ఇండోర్ స్టేడియం, సాయి సందీప్ బ్యాడ్మింటన్ అకాడమీల్లో వచ్చే నెల 3 నుంచి 11వ తేదీ వరకు 'యోనెక్స్-సన్ రైజ్ కలగర నాగబాబు స్మారక ఆలిండియా సబ్ జూనియర్ ర్యాంకింగ్ బ్యాడ్మింటన్ టోర్నీ నిర్వహిస్తామని రాష్ట్ర బ్యాడ్మింటన్ సంఘం(ఏపీబీఏ) కార్యదర్శి పోలినేని అంకమ్మచౌదరి తెలిపారు. నగరానికి చెందిన ఆడిటర్ నాగబాబు కృష్ణా జిల్లా బ్యాడ్మింటన్ సంఘానికి ఎనలేని సేవలు అందించారని, అందుకే టోర్నీకి ఇటీవల స్వర్గస్థులైన ఆయన పేరు పెట్టామని చెప్పారు. జాతీయ బ్యాడ్మింటన్ సంఘం(బీఏఐ) వరుసగా రెండో ఏడాది రాష్ట్ర బ్యాడ్మింటన్ సంఘానికి ర్యాంకింగ్ టోర్నీ కేటాయించిందన్నారు. అండర్-15, 17 కేటగిరీల్లో నిర్వహించే ఈ టోర్నీలో సుమారు 1,500 మంది షట్లర్లు తలపడతారని తెలిపారు.

డిసెంబరు 15న జాతీయ స్థాయి కరాటే పోటీలు

విజయవాడ క్రీడలు, న్యూస్‌టుడే: రాష్ట్ర కరాటే సంఘం ఆధ్వర్యంలో డిసెంబరు 15వ తేదీన విశాఖపట్నం పోర్ట్ స్టేడియంలో మేకల విజయసారథి స్మారక జాతీయ స్థాయి కరాటే పోటీలు నిర్వహిస్తామని టోర్నీ నిర్వాహకుడు సీహెచ్ సతీష్‌కుమార్ తెలిపారు. నగరంలోని ఓ హోటల్‌లో ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. 20 ఏళ్ల నుంచి జాతీయ స్థాయి కరాటే పోటీలు విశాఖలో నిర్వహిస్తున్నామన్నారు. నగరానికి చెందిన మాస్టర్ మేకల విజయసారథి ఇటీవల మరణించారని, ఆయన స్మారకార్థం ఈ ఏడాది పోటీల నిర్వహణకు శ్రీకారం చుట్టామని చెప్పారు. స్వర్గీయ విజయసారథి సోదరుడు, ప్రిన్సిపల్ శాస్త్రవేత్త, సుజయ్ బయోటెక్ ఎండీ మేకల లక్ష్మీప్రసాద్ ముఖ్యఅతిథిగా పాల్గొని పోటీల గోడపత్రిక ఆవిష్కరించారు. రాష్ట్ర కరాటే సంఘం అధ్యక్షుడు కోల ప్రతాప్, కార్యదర్శి జి.ఆనందబాలు తదితరులు పాల్గొన్నారు.

పట్టభద్రులూ.. ఓటు నమోదు చేసుకోండి

రేపటి నుంచి నవంబరు 6 వరకు దరఖాస్తుకు అవకాశం ★ డిసెంబరు 30న తుది ఓటర్ల జాబితా ప్రచురణ

కలెక్టరేట్(గుంటూరు), న్యూస్‌టుడే

ఉమ్మడి కృష్ణా, గుంటూరు జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గం పరిధిలో ఓటర్ల జాబితాకు ఎన్నికల సంఘం ఉత్తర్వులు జారీ చేసింది. ఉమ్మడి జిల్లా పరిధిలోనే ఓటరు నమోదు ప్రక్రియకు యంత్రాంగం చర్యలు చేపట్టింది. ఆ మేరకు ఎన్నికల సంఘం ఉత్తర్వుల్లో పేర్కొంది. ప్రస్తుతం పట్టభద్రుల ఎమ్మెల్సీగా ఉన్న కె.ఎస్.లక్ష్మణరావు పదవీ కాలం 2025, మార్చితో ముగియనుంది. ఈ నేపథ్యంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి ఓటరు జాబితా ప్రక్రియ అక్టోబర్ 1వ తేదీ నుంచి ప్రారంభం కానుంది.

ఓటర్ల జాబితా షెడ్యూల్ ఇలా..

● ఓటరు నమోదుకు సెప్టెంబర్ 30న నోటిఫికేషన్ విడుదల ● 2024, అక్టోబర్ 1 నుంచి నవంబర్ 6వ తేదీ వరకు ఓటరు దరఖాస్తులు స్వీకరిస్తారు. ● నవంబర్ 23న డ్రాఫ్ట్ ఎలక్టోరల్ జాబితా ప్రకటన ● నవంబర్ 23 నుంచి డిసెంబర్ 9వ తేదీ వరకు ముసాయిదా ఓటర్ల జాబితాపై అభ్యంతరాల స్వీకరణ ● డిసెంబర్ 25 నాటికి అభ్యంతరాల పరిష్కారం ● డిసెంబర్ 30న తుది ఓటర్ల జాబితా ప్రకటన

నమోదు ఎలాగంటే...

ఉమ్మడి కృష్ణా, గుంటూరు జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికలకు గుంటూరు జిల్లా అధికారి రిటర్నింగ్ అధికారిగా వ్యవహరిస్తారు. గతంలో పట్టభద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికలకు నమోదు చేసుకున్న ఓటు ప్రస్తుతం ఉండదు. వారు కూడా కచ్చితంగా ఓటరుగా నమోదు చేసుకోవాల్సిందే. 2021, అక్టోబర్ నాటికి పట్టభద్రులైన వారు ఓటరుగా నమోదయ్యేందుకు అర్హులు. దరఖాస్తులు మండల కేంద్రాల్లోని ఎంపీడీవో, తహసీల్దార్ కార్యాలయాల్లో అందించవచ్చు. లేకుంటే ఆన్‌లైన్ ద్వారా కూడా నమోదు చేసుకోవచ్చు. ఇందుకు సంబంధించి ఫారం18, 19ని నమోదు చేసి ఓటరుగా నమోదయ్యేందుకు దరఖాస్తు చేసుకోవాలి.

రాష్ట్ర నూతన కార్యవర్గం ఎన్నిక

సూర్యారావుపేట: ఆలిండియా సెంట్రల్ ఆర్మ్‌డ్ ఫోర్సెస్ ఎక్స్ సర్వీస్‌మెన్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని ఆదివారం విజయవాడలో ఎన్నుకున్నారు. సూర్యారావుపేటలోని అసోసియేషన్ కార్యాలయంలో హాజరైన ప్రతినిధులు రాష్ట్ర కమిటీని ఎన్నుకున్నారు. అసోసియేషన్ ఛైర్మన్‌గా పి.సి.స్వామి, అధ్యక్షుడిగా వి.హరినాథ్, కార్యదర్శిగా జి.ఎస్.బి.సుబ్రహ్మణ్యం, కోశాధికారిగా ఎస్.శ్రీనివాస్, గౌరవ అధ్యక్షుడిగా టి.రాజేష్‌కుమార్, ఉపాధ్యక్షుడిగా సీహెచ్ ఏడుకొండలు, సంయుక్త కార్యదర్శిగా ప్రభాకరరావులను ఎన్నుకున్నారు.

కార్యక్రమంలో ఆలిండియా సెంట్రల్ ఆర్మ్‌డ్ ఫోర్సెస్ ఎక్స్ సర్వీస్‌మెన్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు

చౌక బియ్యంతో లారీ పట్టివేత

గుడివాడ గ్రామీణం: ఉమ్మడి కృష్ణాలో గత అయిదేళ్లుగా దళారుల ద్వారా రేషన్ బియ్యం కొనుగోలు చేసి కాకినాడకు తరలించే మాఫియాకు చెందిన లారీని 25 టన్నుల బియ్యంతో ఆదివారం గుడివాడ టూటౌన్ పోలీసులు పట్టుకున్నారు. మాఫియా ముఠా కొందరు బియ్యం కొనే వారిని నియమించుకొని గుడివాడలో రేషన్ బియ్యం పంపిణీ వాహనాలు, టీవీఎస్ మోపెడ్ల ద్వారా ప్రతి నెలా కిలో రూ.8, రూ.10 చొప్పున బియ్యం కొనుగోలు చేస్తారు. వాటిని ఒక చోటుకు చేర్చి సంచులు మార్చి లారీల ద్వారా కాకినాడకు తరలిస్తున్నారు. దీంతోపాటు బియ్యాన్ని మిల్లులో పాలిష్ పట్టించి అధిక రేటుకు అమ్మేస్తున్నారు. ఇందులో సిద్ధ హస్తుడైన పామర్రుకు చెందిన గొట్టాపు రమేష్‌బాబుపై ఇప్పటికే ఉమ్మడి కృష్ణా జిల్లా పరిధిలో పలు కేసులున్నట్లు తెలుస్తోంది. గుడివాడలో ఆదివారం పట్టుబడిన లారీ కూడా అతడికి చెందినదే. లారీని టూటౌన్ ఎస్ఐ హుడి నాగరాజు అదుపులోకి తీసుకొని కేసులు నమోదు చేశారు. ఆ బియ్యాన్ని తాహసీల్దారు రామకోటేశ్వరరావుకు అప్పగించి ఎంఎల్ఎస్ పాయింట్‌కు తరలించారు. ఈకేసులో లారీ డ్రైవర్ పెద్దిరెడ్డి రాజేష్‌ను అదుపులోకి తీసుకున్నారు. అతని నుంచి సేకరించిన సమాచారం మేరకు గుడివాడకు చెందిన పెద్ది అర్జున రావు, శివ, గొట్టాపు రమేష్ బాబుల కోసం గాలింపు చర్యలు చేపట్టారు. వారందరిపైనా పీడీ యాక్టు కింద కేసులు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

కుల గణనతోనే బీసీల హక్కులు సాధ్యం

కులాంధ్రప్రదేశ్ పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న బీఎస్పీ రాష్ట్ర కో-ఆర్డినేటర్ పూర్ణచంద్రరావు, బీఎస్పీ, బీసీ సంఘ నేతలు

ఈనాడు డిజిటల్, అమరావతి: కుల గణనతోనే బీసీల హక్కులు, రాజకీయ మనుగడ ఉంటుందని బీఎస్పీ రాష్ట్ర కోఆర్డినేటర్, మాజీ డీజీపీ పూర్ణచంద్రరావు అన్నారు. ప్రభుత్వం వెంటనే కుల గణన చేసి, బీసీలకు రాజకీయ ప్రాధాన్యం కల్పించాలని డిమాండ్ చేస్తూ అక్టోబరు 9న విజయవాడలోని ధర్నా చౌక్‌లో రాష్ట్ర స్థాయి మహాధర్నా నిర్వహిస్తామన్నారు. విజయవాడ నగరంలోని హోటల్ ఐలాపురంలో ఆదివారం పార్టీ నేతలు, బీసీ సంఘాల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ధర్నాకు సంబంధించిన కరపత్రాన్ని, కులాంధ్రప్రదేశ్ అనే పుస్తకాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. 'దేశంలో సింహభాగంలో ఉన్న బీసీలకు రాజకీయ ప్రాతినిధ్యం, నిధులు, నియామకాలు రిజర్వేషన్ ప్రకారం జరగడం లేదు. రాష్ట్రంలోని రెండే కుల పార్టీల మధ్య బీసీల రాజకీయ హక్కులు చిద్రం అవుతున్నాయి. వెంటనే కుల గణన చేసి.. బీసీలకు రాజకీయ ప్రాధాన్యత పెంచాలి. అసెంబ్లీ, స్థానిక సంస్థలకు, నామినేటెడ్, ఇతర పదవులకు అవకాశాలు కల్పించాలని' ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అక్టోబరు 9న నగరంలో జరగనున్న మహాధర్నాలో బీసీలంతా ఏకమై పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బీఎస్పీ రాష్ట్ర అధికార ప్రతినిధి లక్కెపోగు వందన్‌కుమార్, పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పుష్పరాజు, బీసీ సంఘం నేత వై.కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

అంతుపట్టని వ్యాధులపై పరిశోధనలు అవసరం

సదస్సు ప్రారంభిస్తున్న కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ తదితరులు

కరెన్సీనగర్, న్యూస్‌టుడే: రాష్ట్రంలో వైద్య రంగం విస్తరిస్తున్న నేపథ్యంలో అంతుపట్టని వ్యాధులపై పరిశోధనలు ఇంకా చేయాల్సిన అవసరం ఉందని కేంద్ర గ్రామీణాభివృద్ధి, కమ్యూనికేషన్ల శాఖ సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ అన్నారు. కొవిడ్ సమయంలో ఊపిరితిత్తుల సమస్యతో బాధపడిన వారికి వారికి ఎదురయ్యే అనారోగ్య సమస్యలపై మణిపాల్ హాస్పిటల్ ఆధ్వర్యంలో విజయవాడ నోవోటెల్‌లో 'లంగ్ మ్యాట్రిక్స్'పై ఆదివారం అవగాహన సదస్సు నిర్వహించారు. సదస్సును ప్రారంభించిన కేంద్ర మంత్రి మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాజధానిగా అమరావతి పురోభివృద్ధి సాధిస్తోందని, మెడికల్ హబ్‌గా మారనుందని తెలిపారు. అంటువ్యాధులు ప్రబలకుండా ప్రజల్లో అవగాహన తీసుకురావాలని సూచించారు. ఆస్పత్రి పల్మనాలజిస్ట్ లోకేష్ గుత్త, ఉదయ్ కిరణ్, క్లస్టర్ హెడ్ సుధాకర్ కంటిపూడి మాట్లాడారు. పల్మనాలజీ, రుమటాలజీ, అంటువ్యాధుల రంగంలో నిపుణులు, సుమారు 400 మంది వైద్యులు పాల్గొన్నారు.

ఉద్యోగోన్నతులపై దృష్టి సారించాలి

అభవాదం చేస్తున్న అసోసియేషన్ నాయకులు

విజయవాడ సిటీ, న్యూస్‌టుడే : విద్యాశాఖలోని సిబ్బందికి కొన్నేళ్లుగా ఉద్యోగోన్నతులు ఇవ్వకుండా జాప్యం చేస్తున్నారని, దీనిపై కూటమి ప్రభుత్వం దృష్టి పెట్టాలని పాఠశాల విద్య సర్వీస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు ఎం.ఫణికుమార్ అన్నారు. రాష్ట్ర పాఠశాల విద్యాశాఖ సర్వీస్ అసోసియేషన్ రాష్ట్ర కార్యవర్గ సమావేశాన్ని పున్నమ్మతోటలోని సబ్‌కలెక్టరేట్ ప్రాంగణం సభా మందిరంలో ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జిల్లా విద్యాశాఖ కార్యాలయాల్లో సూపరింటెండెంట్, ఏడీ, డీఈవో, డీఈవో ఉద్యోగోన్నతులను సీనియారిటీ, విద్యార్హత ఉన్న వారికి ఇవ్వకపోవడం వల్ల తాము నిర్వహిస్తున్న మినిస్టిరియల్ పోస్టుల్లోనే ఉద్యోగ విరమణ పొందుతున్నారని తెలియజేశారు. దీని వల్ల ప్రభుత్వం నుంచి వచ్చే ఎన్నో అవకాశాలను కోల్పోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. దీర్ఘకాలంగా నెలకొన్న సమస్యలు పరిష్కరించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి టి.సుధాకర్, ఆర్గనైజింగ్ కార్యదర్శులు జె.చంద్రహారీష్, జి.హరి రామానాయక్, ఉపాధ్యక్షులు జి.వి.రమణ, కె.రాంబాబు పాల్గొన్నారు. అనంతరం రాష్ట్ర పాఠశాల విద్యాశాఖ సర్వీస్ అసోసియేషన్ అధ్యక్షురాలిగా పద్మకుమారి, ప్రధాన కార్యదర్శిగా శ్రీనివాస్‌ను ఎన్నుకున్నారు.

బాధితులందరికీ న్యాయం చేయాలి

మాట్లాడుతున్న సీహెచ్ బాబూరావు

అజిత్‌సింగ్‌నగర్(మధురానగర్), న్యూస్‌టుడే: వరద బాధితుల గుర్తింపులో నిబంధనలను మార్చాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు సీహెచ్ బాబూరావు డిమాండ్ చేశారు. ఆదివారం అజిత్‌సింగ్‌నగర్, న్యూరాజరాజేశ్వరీపేట తదితర ప్రాంతాల్లో ఆయన పర్యటించారు. దసరా పండగకు ముందే బాధితులందరికీ న్యాయం చేయాలని కోరారు. మంత్రులు, ప్రజా ప్రతినిధులు, అధికారులు కలెక్టరేట్ కేంద్రంగా ప్రజల ఫిర్యాదులను తీర్చాలని డిమాండ్ చేశారు. గతంలో ఇచ్చిన హామీ మేరకు సోమవారంలోగా అందరికీ సాయం అందించాలని లేని పక్షంలో ఆందోళన తప్పదని హెచ్చరించారు. సీపీఎం నేతలు బి.రమణారావు, టి.శ్రీనివాస్, రాము, రాజులమ్మ తదితరులు పాల్గొన్నారు.

పరిహారం రెట్టింపునకు డిమాండ్

విజయవాడ(గాంధీనగర్), న్యూస్‌టుడే: వరదల్లో బాధితులు లక్షల్లో నష్టపోతే ప్రభుత్వం నామమాత్రపు పరిహారం ప్రకటించి అది కూడా సరిగా అందించలేదని ఐఎఫ్‌టీయూ రాష్ట్ర అధ్యక్షుడు పి.ప్రసాద్ అన్నారు. ప్రభుత్వం ఇచ్చిన పరిహారం ఏమాత్రం సరిపోలేదని రెట్టింపు చేయాలని డిమాండ్ చేశారు. ఆదివారం ధర్నా చౌక్‌లో నిర్వహించిన ధర్నాలో ఆయన మాట్లాడారు. 2.87 లక్షల ఇళ్లు వరదల్లో మునిగిపోయాయని, నష్టాన్ని రూ.6,800 కోట్లగా రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిందని కానీ పరిహారం చెల్లింపులో కేవలం రూ.600 కోట్లతో సరిపెట్టడం ప్రజలను మోసం చేయడమేనన్నారు.

ఎఫ్‌టీయూ నాయకులు, వరద బాధితుల ధర్నా

ఆ డబ్బులో కూడా రూ.400 కోట్లు దాతలు ఇచ్చినవేనని అన్నారు. ఎన్యుమరేషన్‌కు ఇతర జిల్లాల అధికారులను ఉపయోగించి లబ్ధిదారుల సంఖ్యను కుదించే విధంగా ప్రభుత్వం ఒక పథకం ప్రకారంగా చేసిందని ఆరోపించారు. వాస్తవానికి వరద నష్టం రూ.10 వేల కోట్లు ఉంటుందని చెప్పారు. మునిగిన ఆటోలను నమోదు చేయలేదని చేసినా నోర్ రిపేర్ అని రాశారని పేర్కొన్నారు. మునిగిన ప్రతి ఆటోకి రూ.25 వేల పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ మాట్లాడుతూ వరద ముంపునకు ముందస్తు చర్యలు తీసుకోకపోవడంతోనే ప్రజలు భారీగా నష్టపోయారన్నారు. ప్రగతిశీల ఆటో కార్మిక సంఘం అధ్యక్షుడు డి.శ్రీనివాసరావు, మునిశంకర్, ఎ.రవిచంద్ర, వెంకటేశ్వరరావు, సలీం, కె.దుర్గారావు, పెద్దిరాజు, శ్రీధర్, రఫి, యాదగిరి, వలి, రాజు పెద్ద సంఖ్యలో ఐఎఫ్‌టీయూ నాయకులు, వరద బాధితులు పాల్గొన్నారు.

'హిందువుల మనోభావాలు దెబ్బతీసేలా జగన్ తీరు'

వేంకటేశ్వరస్వామి ఆలయం వద్ద భాజపా నేతలు కుమారస్వామి, శ్రీరామ్ తదితరులు

లబ్బీపేట(విజయవాడ సిటీ), న్యూస్‌టుడే : 'జగన్ క్రైస్తవ మతం తీసుకున్నారు... తప్పులేదు. ఆయన పాలించిన ఐదేళ్ల కాలంలో హిందూ సంప్రదాయాలను మంటకలిపేలా.. . వారి మనోభావాలు దెబ్బతినేలా వ్యవహరించారు' అని భాజపా కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు చిగురుపాటి కుమారస్వామి ఆరోపించారు. తిరుమల లడ్డూ వ్యవహారంలో వైకాపా నాయకులు దేవాలయాల్లో పూజలు నిర్వహించిన నేపథ్యంలో.. 'గోవు ఘోష వినుగోవిందా' పేరుతో గో మూత్రంతో ఆలయాలను భాజపా నాయకులు శుద్ధి చేస్తున్నారు. అందులో భాగంగా లబ్బీపేట వెంకటేశ్వరస్వామి ఆలయాన్ని ఆదివారం శుద్ధి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... వైకాపా ప్రభుత్వం హయాంలోనే శ్రీవారి లడ్డూని అపవిత్రం చేశారని మండిపడ్డారు. లడ్డూ కల్తీ కాలేదని, కావాలనే రాజకీయాలు చేస్తున్నారంటూ.. ప్రక్షాళన పేరుతో వైకాపా నాయకులు చేపట్టిన చర్యలు దెయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉందని విమర్శించారు. జగన్ పాపాలు బయటపడుతున్నాయని అన్నారు. కల్తీ నెయ్యి ఘటనపై విచారణ చేసి బాధ్యులను శిక్షించాలని ప్రభుత్వాన్ని కోరారు. భాజపా జిల్లా అధ్యక్షుడు అడ్డూరి శ్రీరామ్ మాట్లాడుతూ గత ప్రభుత్వం తిరుమలను రాజకీయ పునరావాస కేంద్రంగా మార్చేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. నాయకులు చైతన్యశర్మ, పోతంశెట్టి నాగేశ్వరరావు, షేక్ బాజీ, కాకాని తరుణ్ తదితరులు పాల్గొన్నారు.

అర్ధాంతరంగా ముగిసిన వార్షిక సమావేశం

ఇబ్రహీంపట్నంగ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలోని కేతనకొండ గ్రామంలో ఆదివారం జరిగిన ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రప్రభుత్వ ఉద్యోగుల పరస్పర సహాయ సహకార గృహ నిర్మాణ సంఘం వార్షిక సర్వసభ్య సమావేశం గందరగోళం మధ్య అర్ధాంతరంగా ముగిసింది. కోరం ఉందని సమావేశాన్ని ప్రారంభిస్తున్నట్లు సంఘం అధ్యక్షుడు సుబ్బరాజు, కోరం లేదని సమావేశాన్ని నిలిపివేయాలని సభ్యులు వాదనలాడుకోవడంతో గందరగోళం నెలకొంది. సభ్యులు వేదిక వద్దకు చేరుకుని పాలకవర్గానికి వ్యతిరేకంగా నినాదాలు చేయగా..అధ్యక్షుడికి సభ్యులకు మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. పోలీసులు వచ్చి ఇరువర్గాలను శాంతపరిచే ప్రయత్నం చేశారు. ప్రైవేట్ సెక్యూరిటీ సహాయంతో అధ్యక్షుడు సుబ్బరాజు వేదిక దిగి వెళ్లిపోయారు. సంఘంలో అవకతవకలు జరిగాయని ప్లాట్ల అభివృద్ధికి అదనంగా డబ్బు చెల్లించాలని పాలకవర్గం ఏకపక్ష నిర్ణయాలు తీసుకుందని..ప్రభుత్వం విచారణ చేసి న్యాయం చేయాలని సభ్యులు డిమాండ్ చేశారు.

★ మరోవైపు సంఘం అధ్యక్షుడు సుబ్బరాజు మీడియాతో మాట్లాడుతూ..ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల పరస్పర సహాయ సహకార గృహ నిర్మాణ సంఘంలో ఎలాంటి అక్రమాలు జరుగలేదని పేర్కొన్నారు. కొందరు సభ్యులు ఉద్దేశపూర్వకంగా సంఘంపై ఆరోపణలు చేస్తున్నారన్నారు.

సంఘం సభ్యులకు, అధ్యక్షుడి వర్గానికి మధ్య వాగ్వాదం

నిర్వహణ ఖర్చులు పెరగడంతోనే ప్లాట్ల అభివృద్ధికి సభ్యుల నుంచి సహాయం కోరామన్నారు. త్వరలోనే పూర్తిగా వెంచరును అభివృద్ధి చేసి సభ్యులకు అప్పగిస్తామన్నారు. ప్రభుత్వ దర్యాప్తు కూడా అంతా పారదర్శకంగా జరిగిందని ఎలాంటి దుబారా అక్రమాలు జరగలేదని తేలిందన్నారు.

ఫలించిన ఆటోకార్మికుడి సమయస్ఫూర్తి

ఆసుపత్రిలో చేరిన కానిస్టేబుల్ నాగరాజు

ఆటో డ్రైవర్ నాగులును సన్మానిస్తున్న అధికారులు, ప్రస్తుతం నాగరాజు (గళ్ల చొక్కా)

భవానీపురం, న్యూస్‌టుడే: రోడ్డు ప్రమాదాలకు గురైన వారిని ఎంత త్వరగా ఆసుపత్రిలో చేర్పించి వైద్యం అందిస్తే అంతే త్వరగా కోలుకునేందుకు అవకాశం ఉంటుంది. ఓ ఆటో డ్రైవర్ సకాలంలో స్పందించి, సమయస్ఫూర్తితో వ్యవహరించడం కారణంగా ఎక్సైజ్ కానిస్టేబుల్‌కు ప్రాణాపాయం తప్పింది. వివరాలు ఇలా ఉన్నాయి... వరద సహాయక కార్యక్రమాల్లో పాల్గొన్న భవానీపురం ఎక్సైజ్ కానిస్టేబుల్ మోరు నాగరాజు ఈనెల ఏడున అర్ధరాత్రి ఒంటిగంట సమయంలో గన్నవరంలోని ఇంటికి వెళ్తుండగా నిడమానూరు వద్ద ద్విచక్రవాహనం అదుపు తప్పి ప్రమాదానికి గురయ్యారు. రహదారి వెంట పడిపోయిన నాగరాజును అటుగా వెళ్తున్న ఆటోడ్రైవర్ నాగులు గుర్తించి ఎక్సైజ్ అధికారులకు తెలిపి ఆసుపత్రిలో చేర్పించారు. దీంతో అతడికి సకాలంలో వైద్యులు వైద్యసేవలు అందించడంతో ఇటీవల నాగరాజు కోలుకున్నారు. అపస్మారక స్థితిలో పడి ఉన్న కానిస్టేబుల్ నాగరాజు పరిస్థితిని అధికారులకు తెలిపి, అతడిని ఆసుపత్రికి తీసుకువెళ్లేందుకు కృషి చేసిన ఆటోడ్రైవర్ షేక్.నాగులును అధికారులు సన్మానించారు. భవానీపురం ఎక్సైజ్ సీఐ టి.గోపాలకృష్ణ, పూర్వ సీఐ వర్మ, మరో సీఐ కె.శ్రీనుబాబు, సిబ్బంది ఉన్నారు.

EENADU eClassifieds

BUSINESS SERVICES

బంగారం బ్యాంకులలో/ ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈరోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). Ph: 91699 22299.

EDUCATION

Prabhas College, VJA: ADMS for BA, B.Com, B.Sc., (All) BBA, BCA, MA, M.Com, M.Sc., (Micro/ CHE/ Comp) MHRM, MBA, MCA & B.Ed., L.D. 30-9-24. ✆ 0866-2532525, 2533567.

ఆంధ్ర, నాగార్జున యూనివర్సిటీల ద్వారా Degree, P.G, MBA, MCA, Authorised Study & Exam Centre. డైరెక్ట్ 10th, ఓపెన్ సం||లో ఇంటర్. భవ్య అకాడమి (Since: 2001). ✆ 97053 35678.

HEALTH & CARE

మద్యపానం మానేయడం ఎలా? బరువు పెరుగుటకు, జాయింట్ పెయిన్స్, షుగర్‌కు. విజయవాడ- శ్రీ శరణం లాడ్జి పాత బస్టాండ్ ఎదురుగా, బందర్ రోడ్. ప్రతీనెల 2, 16 తేదీల్లో మందులు.

REAL ESTATE

FLAT FOR SALE

పోరంకి సెంటర్‌కి అతిదగ్గరలో 3 B/R 1680 S.F.T. సెమీ ఫర్నిష్డ్ గ్రూప్ హౌస్, ఫస్ట్‌ఫ్లోర్ లిఫ్ట్, కార్ పార్కింగ్‌తో అమ్మకమునకు కలదు. ✆ 88857 78844.

JOBS

Wanted Experienced Faculties to Teach MS Office, C Language, Java, Python, Tally, SAP, Auto CAD, 3DS Max, Revit, Catia, Spoken English. Ph: 82971 81899.

కంపోడు సబ్ రిజిస్ట్రార్ ఆఫీసు దగ్గర డాస్తావేజు లేఖరి కార్యాలయంలో పనిచేయుటకు అనుభవము గల తెలుగు టైపిస్టు కావలెను ఆకర్షణీయమైన జీతం ఇవ్వబడును. ఫోన్: 9963790140

హరేకృష్ణ హోండేర్ విజయవాడ నందు వృద్ధులను / షేషంబ్స్ / చంటిపిల్లలను చూసుకొనుటకు వర్కర్స్ / నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం కలదు. జీతం: 18k. ✆ 96405 28899, 96406 48899.

త్రిక్షేత్ర హోండేర్ హైదరాబాద్ నందు వృద్ధులను / షేషంబ్స్ / చంటి పిల్లలను చూసుకొనుటకు వర్కర్స్ / నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం కలదు. జ

తిరువూరు

• తిరువూరు • మైలవరం

సమస్యలపై గళం వినిపించాల్సిందే

ఇబ్రహీంపట్నంగ్రామీణం, న్యూస్‌టుడే

అభివృద్ధి పనులకు ఊతమిస్తూ జరగాల్సిన మండల పరిషత్తు సర్వసభ్య సమావేశాలు మొక్కుబడి తంతుగా సాగుతున్నాయి. ఇబ్రహీంపట్నం మండల పరిషత్తు అధ్యక్షురాలు పాలడుగు జ్యోత్స్న అధ్యక్షతన సోమవారం మండల పరిషత్తు సర్వసభ్య సమావేశం జరుగనుంది. ఇబ్రహీంపట్నం గ్రామీణ మండలంలో పది మంది సర్పంచులు 13 మంది ప్రాదేశిక నియోజకవర్గ సభ్యులు ఉన్నారు. ఎజెండాలో శాఖల వారీగా అభివృద్ధి కార్యక్రమాల సమీక్షలపై అధికారుల నివేదికలు తదితరాలున్నాయి. కానీ ప్రజా ఎజెండా మాత్రం వేరుగా ఉంది. మండల పరిధిలో డెంగీ, మలేరియా, విషజ్వరాలు ప్రబలుతున్నాయి. వరద కారణంగా గ్రామాల్లో పలు సమస్యలతో ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారు. అధికారుల ప్రగతి నివేదికలోని వివరాలను చర్చించి వాటి అమలుతీరును సమీక్షించాల్సిన అవసరం ఉంది. ప్రజా సమస్యలపై దృష్టి పెట్టి వాటి పరిష్కారానికి సమావేశంలో ఎంపీటీసీలతో పాటు సర్పంచులు తమ గళాన్ని వినిపించాలని పల్లెవాసులు కోరుతున్నారు.

వీటిపై దృష్టి పెట్టాల్సి ఉంది

రోజూ ఇంటింటా చెత్త సేకరణ..వీధుల్లో పోగైన చెత్తను సకాలంలో తరలించడాలు లేవు.. స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమాలు నామమాత్రమే. వరదల తర్వాత వ్యాధులు ప్రబలుతున్నాయి. దోమలతో ప్రజలు వ్యాధుల బారిన పడుతున్నారు. వైద్యఆరోగ్య శాఖ పనితీరు ప్రశ్నార్థకమే. వీధి దీపాల మరమ్మతులు సక్రమంగా జరగడం లేదు. ఆన్ అండ్ ఆఫ్ సిస్టమ్ పూర్తిగా పాడైంది. నదీ తీర గ్రామాలకు ఇబ్రహీంపట్నం సమగ్ర రక్షిత నీటి పథకం నుంచి సరఫరా అస్తవ్యస్తంగా ఉంది. ట్యాంకుల శుభ్రత సరిగా లేదని గ్రామస్థులు పేర్కొంటున్నారు. వరద వల్ల గ్రామాల్లో రహదారులు, మురుగు కాలువలు ధ్వంసమయ్యాయి. ఇలా ఎన్నెన్నో.. ప్రజా ఎజెండాను చర్చించి గ్రామ సమస్యల పరిష్కారానికి మండల పరిషత్తు సాధారణ నిధుల కేటాయింపుల కోసం పోరాడాల్సిన అవసరం ఉందని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

అధిష్ఠానం ఆదేశాలతో ర్యాలీ విరమణ

తిరువూరు, న్యూస్‌టుడే: స్థానిక బైపాస్‌రోడ్డులోని విఘ్నేశ్వరస్వామి ఆలయం నుంచి రాజుపేట సోమవారం సాయంత్రం 4 గంటలకు 'సేవ్ తిరువూరు' పేరిట ర్యాలీకి ఎమ్మెల్యే సామాజిక మాధ్యమాల వేదికగా పిలుపునిచ్చారు. విషయం అధిష్ఠానం దృష్టికి వెళ్లడంతో పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు ఎమ్మెల్యే కొలికపూడికి ఆదివారం ఫోన్ చేసి ర్యాలీ విరమించుకోవాలని ఆదేశించారు. దీంతో ర్యాలీ విరమించుకున్నట్లు ఎమ్మెల్యే వీడియో సందేశం విడుదల చేశారు. కృష్ణా- గుంటూరు జిల్లాల పట్టభద్రుల ఎన్నికలకు సంబంధించి ఓట్ల నమోదుపై చర్చించే నిమిత్తం తిరువూరు క్యాంపు కార్యాలయంలో సోమవారం సాయంత్రం 4 గంటలకు నియోజకవర్గ నాయకులతో జరిగే సమావేశంలో ఎమ్మెల్యే పాల్గొంటారని ప్రకటన విడుదల చేశారు.

నూజివీడు మార్గంలో భారీగా కోతకు గురైన వెల్వడం ప్రధాన రహదారి

కోసుకుపోయిన చిలుకూరివారిగూడెం మార్గం

వణికిస్తున్న రహదారులు

న్యూస్‌టుడే, మైలవరం

భారీ వరదలకు చాలా గ్రామాల్లో రహదారులు, చెరువు కట్టలు కొట్టుకుపోయాయి. ప్రధాన రహదారులపై ప్రవహించిన వరద తారు రోడ్లను సైతం ధ్వంసం చేసింది. ఫలితంగా వందల కోట్ల మేర నష్టం వాటిల్లింది. బుడమేరు ప్రవాహ ప్రాంతాల్లో ఉన్న రహదారుల కోతకు గురవడంతో అటుగా ప్రయాణించాలంటే ప్రజలు హడలిపోతున్నారు. మైలవరం, తిరువూరు నియోజకవర్గాల పరిధిలో భారీ వర్షాల ప్రభావం తీవ్రంగా పడింది. జాతీయ రహదారుల దగ్గర నుంచి పలు ప్రధాన రహదారులను సైతం వదర ముంచెత్తగా.. వరద తగ్గిన తర్వాత రహదారి అంచుల కోతలు బయటపడ్డాయి.

భారీ కోతలతో ప్రమాదకరంగా ప్రయాణాలు

✦ మండలంలోని వెల్వడంలో నూజివీడు మార్గం ప్రధాన రహదారి బుడమేరు వాగు సమీపంలో భారీగా కోతకు గురైంది. దాదాపు 100 మీటర్లకు పైగా అంచుల మొదలు తారు రోడ్డు కొట్టుకుపోయింది.

✦ మండలంలోని చిలుకూరి వారిగూడేనికి వెళ్లే మార్గంలో విద్యుత్తు ఉపకేంద్రం సమీపంలో రెండు మీటర్ల లోతున రోడ్డు కోతకు గురైంది.

✦ జంగాలపల్లి మార్గంలో రోడ్డుతో పాటు వంతెన వద్ద కోతకు గురవడంతో రాకపోకలకు వీలుగా తాత్కాలిక ఏర్పాట్లు చేశారు.

✦ జి.కొండూరు మండలంలో అసంపూర్తిగా ఉన్న దుగ్గిరాల పాడు రహదారి పరిస్థితి దయనీయంగా మారింది.

✦ గుర్రాజుపాలెం రహదారి కోతకు గురవగా, దాదాపు 15 రోజుల పాటు మరో మార్గంలో ఆ గ్రామ ప్రజలు ప్రధాన మార్గానికి చేరుకోగా, తాత్కాలికంగా తూములు ఏర్పాటు చేసి, రాకపోకలను పునరుద్ధరించారు.

✦ రెడ్డిగూడెం మండలం నాగులూరు వద్ద ప్రధాన రహదారి కొట్టుకుపోగా, స్థానిక నాయకులే తాత్కాలిక చర్యలు చేపట్టారు.

✦ తిరువూరు మండలంలోని టేకులపల్లి, గానుగపాడు రహదారి భారీగా కోతకు గురవగా, తాత్కాలికంగా గండ్లు పూడ్చారు.

రూ.162 కోట్లతో ప్రతిపాదనలు

మైలవరం డివిజన్ పరిధిలో గల మైలవరం, తిరువూరు నియోజకవర్గాల్లో దెబ్బతిన్న రహదారుల అభివృద్ధికి మొత్తం రూ.162 కోట్లతో అంచనాలను ప్రభుత్వానికి పంపాం. మరమ్మతులకు సంబంధించి ఇంకా ఎటువంటి ఆదేశాలు రాలేదు. ప్రభుత్వ ఆమోదం రాగానే పనులు ప్రారంభిస్తాం. ర.భ. శాఖ పరిధిలోని చంద్రగూడెం వంతెన, హెచ్.ముత్యాలంపాడు వంతెనతో పాటు పలు కాజ్‌వేలు దెబ్బతిన్న విషయంపై అంచనాలు రూపొందించాం.

- ఏడుకొండలు,
ర.భ, ఈఈ, మైలవరం

ఇవే ఆ మార్గాలు

వినాయకుడి లడ్డూ రూ.67 వేలు

మైలవరం, న్యూస్‌టుడే: మండలంలోని కొత్త చండ్రగూడెంలో శ్రీలక్ష్మి నారాయణస్వామి వినాయక ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన చవితి వేడుకల్లో గణపతి లడ్డూ వేలం నిర్వహించగా..రూ.67 వేలకు శీలం వరబాబు దక్కించుకున్నట్లు నిర్వాహక కమిటీ తెలిపింది. ఆదివారం వినాయకుడి ఊరేగింపును వైభవంగా నిర్వహించి, నిమజ్జనం చేశారు.

వరద బాధితులకు దుప్పట్ల పంపిణీ

జి.కొండూరు: వెల్లటూరులో బుడమేరు వరద ముంపునకు గురైన బాధితులకు గ్రామానికి చెందిన నీటి సంఘం మాజీ అధ్యక్షుడు పగడాల పెదసాంబయ్య, ఆయన కుమారుడు రామకృష్ణ ఆధ్వర్యంలో 200 వందల కుటుంబాలకు దుప్పట్లను ఇంటింటికీ తిరిగి అందజేశారు.

2 నుంచి రాష్ట్ర స్థాయి క్రికెట్ పోటీలు

నెమలి(గంపలగూడెం), న్యూస్‌టుడే: మండలంలోని నెమలిలో దసరా పండుగ పురస్కరించుకొని వ్యాయామోపాధ్యాయుడు బాణోత్ మురళీధర్‌సింగ్ జ్ఞాపకార్థం అక్టోబర్ 2 నుంచి ఉభయ తెలుగు రాష్ట్రాల స్థాయిలో 'నెమలి కప్-2024' క్రికెట్ పోటీలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. దాతల సౌజన్యంతో వరుస నాలుగు స్థానాల విజేతలకు రూ.30వేలు, రూ.20వేలు, రూ.15వేలు, రూ.10వేలు చొప్పున బహుమతులు అందజేస్తామన్నారు. ఆసక్తి ఉన్నవాళ్లు 96660 57680 నంబరును సంప్రదించాలన్నారు.

ప్రత్యేక అలంకరణలు

నెమలి(గంపలగూడెం): నెమలి వేణుగోపాలస్వామి ఆలయంలో వచ్చే నెల 3 నుంచి 12వ తేదీ వరకు జరిగే దసరా ఉత్సవాల సందర్భంగా రాజ్యలక్ష్మి అమ్మవారికి పలు అలంకరణలు చేయనున్నట్లు ఆలయ వర్గాలు తెలిపాయి.

మేమున్నాం.. మీకు తోడుగా..

10 AM to 1 PM

తిరువూరు: 85005 44088 మైలవరం: 80085 74705

? రెడ్డిగూడెం కూడలి నుంచి ఎస్సీ వాడకు వెళ్లే మార్గంలో విద్యుత్తు తీగలు కిందకు వేలాడుతూ..ప్రమాదంగా ఉన్నాయి. - **శ్రీనివాసరావు, స్థానికుడు**

✔ తీగలు సరిచేసేలా చర్యలు తీసుకుంటాం
- ఏఈ కిరణ్, రెడ్డిగూడెం – న్యూస్‌టుడే, రెడ్డిగూడెం

? తిరువూరు మండలం కాకర్ల నుంచి వల్లంపట్ల వెళ్లే రహదారి గుంతలు పడి అధ్వానంగా ఉంది. రైతులు, ప్రజలు రాకపోకలు సాగించడానికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.
- ఎస్.బోసుబాబు, కాకర్ల

✔ రహదారుల అభివృద్ధి నిమిత్తం నిధుల మంజూరుకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించాం.
- అక్కారావు, ఆర్‌అండ్‌బీ, ఏఈ

స్పందనకు వందనం

✦ తిరువూరు పాత శ్రీనిధి పాఠశాల వీధిలో ఇటీవల కురిసిన వర్షాలకు నీరు పారేందుకు వీలుగా కాలువల్లో పూడిక తీసిన మట్టిని రోడ్డుపై పోయడంతో ఇబ్బందులు పడుతున్నామని స్థానికులు మేమున్నాం..మీకు తోడుగా'కు చేసిన ఫిర్యాదును ఇన్‌ఛార్జి శానిటరీ ఇన్‌స్పెక్టర్ బుర్రి జగదీశ్ దృష్టికి తీసుకెళ్లగా స్పందించారు. కార్మికులతో మట్టిని తీయించి సమస్య పరిష్కరించారు.

✦ తిరువూరు 3, 12వ వార్డుల్లో కాలువల్లో పిచ్చిమొక్కలు పెరిగి నీరు నిలిస్తోందని కాలనీవాసులు 'మేమున్నాం..మీకుతోడుగా'కు చేసిన ఫిర్యాదుపై ఇన్‌ఛార్జి శానిటరీ ఇన్‌స్పెక్టర్ బుర్రి జగదీశ్ చర్యలు చేపట్టారు. కార్మికులతో కాలువలు పూడిక తీయించి శుభ్రం చేయించారు.

✦ తిరువూరు తహసీల్దార్ కార్యాలయం ఆవరణలో చెత్తాచెదారం పేరుకుందని విద్యార్థులు 'మేమున్నాం..మీకుతోడుగా'కు చేసిన ఫిర్యాదుపై ఇన్‌ఛార్జి శానిటరీ ఇన్‌స్పెక్టర్ బుర్రి జగదీశ్ చర్యలు చేపట్టారు. కార్మికులతో చెత్తాచెదారం తొలగించి డంపింగ్ యార్డుకు తరలించారు.

– న్యూస్‌టుడే, తిరువూరు

విద్యార్థులకు చెకుముకి పరీక్షలు

కొండపల్లి, న్యూస్‌టుడే: విద్యార్థుల్లో సైన్స్ పట్ల ఆసక్తిని పెంచేందుకు చెకుముకి టాలెంట్ టెస్టును గత 34 ఏళ్లుగా నిర్వహిస్తున్నామని జనవిజ్ఞాన వేదిక జిల్లా ఉపాధ్యక్షుడు కామేశ్వరరావు తెలిపారు. ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లోని 8, 9, 10 తరగతులకు చెందిన విద్యార్థులు ఇప్పటికే 1,400 మంది ఎంపికయ్యారన్నారు. వీరికి అక్టోబర్ 1వ తేదీన ఇబ్రహీంపట్నం జూకేర్‌హుస్సేన్ కళాశాలలో మండల స్థాయిలో పోటీలు నిర్వహించనున్నామన్నారు.

సాగర్‌జలాలు

గంపలగూడెం: ఎన్నెస్పీ రెండో జోన్‌లోని మధిర శాఖ కాల్వకు ఆదివారం కల్లూరు మండలం కప్పలబంధం నియంత్రిక నుంచి 763 క్యూసెక్కుల సాగర్‌జలాలు విడుదల చేసినట్లు ఏఈ మహేష్ తెలిపారు.

పంట దెబ్బతిన్న రైతులందరికీ న్యాయం చేస్తాం

జి.కొండూరు, న్యూస్‌టుడే: ఇటీవల కురిసిన వర్షాలకు, బుడమేరు ఉద్ధృతికి పంట నష్టపోయిన రైతులందరికీ కూటమి ప్రభుత్వం న్యాయం చేస్తుందని మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ అన్నారు. మండలంలోని కవులూరు పంట నష్టం అంచనాల్లో భారీ అవకతవకలు జరిగాయని రైతులు శనివారం ఆందోళన చేపట్టగా..ఆదివారం ఆయన స్థానిక రైతులు, వ్యవసాయ అధికారులతో కలిసి రైతు సేవా కేంద్రంలో సమావేశం నిర్వహించారు. రైతులతో పంట నష్టం అంచనాలు పారదర్శకంగా చేపడుతోందని.. ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పంట దెబ్బతిన్న రైతులందరికీ న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. ఇప్పటికే సమస్యను జిల్లా కలెక్టర్, వ్యవసాయశాఖ కమిషనర్ దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. బాధిత రైతులందరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని మరోమారు

కవులూరులో రైతులు, అధికారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వసంత

క్షేత్రస్థాయిలో పంట నష్టం అంచనాలు అధికారులు చేపడతారని వివరించారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి నాగమణమ్మ, మైలవరం ఏడీఏ కె.శ్రీనివాసరావు, తిరువూరు ఏడీఏ కెనడీ, విజయవాడ ఏడీఏలు వెంకటేశ్వరరావు, అనితాభాను, ఏవో ఎం.రాంకుమార్, రైతులు పాల్గొన్నారు.

జనసేనలోకి చేరిక

అమ్మిరెడ్డిగూడెం(గంపలగూడెం), న్యూస్‌టుడే: రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ నాయకత్వంపై నమ్మకంతో గ్రామీణ యువత జనసేన పార్టీలో చేరేందుకు ఆసక్తి చూపిస్తున్నారని ఉమ్మడి కృష్ణా జిల్లా అధ్యక్షుడు బండ్రెడ్డి రామకృష్ణ అన్నారు. మండలంలోని అమ్మిరెడ్డిగూడెంలో ఆదివారం జనసేన పార్టీ జెండా దిమ్మెను ఆవిష్కరించి మాట్లాడారు. గ్రామంలో ఇతర పార్టీలకు చెందిన పి.అమరయ్య, బి.గణేష్ తదితర 50 మంది వరకు జనసేనలో చేరగా వారికి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. జిల్లా ఉపాధ్యక్షుడు బి.శ్రీకాంత్, కార్యదర్శి లక్ష్మి, నియోజకవర్గ ఇన్‌ఛార్జి ఎం.శ్రీనివాసరావు, మండలాధ్యక్షుడు సీహెచ్.వెంకటకృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

ఉత్సాహంగా ఆటల పోటీలు

తిరువూరు, న్యూస్‌టుడే: స్థానిక జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల మైదానంలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నియోజకవర్గ స్థాయి ఆటల పోటీలు ఆదివారం ఉత్సాహంగా ప్రారంభమయ్యాయి. నాలుగు మండలాల నుంచి 400 మంది విద్యార్థులు పాల్గొనగా మున్సిపల్ ఛైర్‌పర్సన్ జి.కస్తూరిబాయి, ఎంపీపీ జి.భారతి, కమిషనర్ జి.లోవరాజు పోటీలను ప్రారంభించారు. ఖోఖో, కబడ్డీ, వాలీబాల్, షటిల్, యోగా, చదరంగం ఆటల పోటీలు నిర్వహించారు.

2కే వాక్‌లో పాల్గొన్న వాకర్స్‌క్లబ్ ప్రతినిధులు, ప్రజలు

గుండె వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

తిరువూరు, న్యూస్‌టుడే: హృదయ సంబంధిత వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, ఏమాత్రం నిర్లక్ష్యంగా ఉన్నా ప్రాణాలకు ముప్పు వాటిల్లుతుందని ప్రముఖ వైద్యనిపుణుడు డాక్టర్ పీవీ శివప్రసాద్ తెలిపారు. వరల్డ్ హార్ట్ డే సందర్భంగా వాకర్స్‌క్లబ్, తోసా ఆధ్వర్యంలో ఆదివారం బోసుబొమ్మకూడలి నుంచి రాజుపేట వరకు 2కే వాక్ నిర్వహించారు. అనంతరం శ్రీరస్తు కల్యాణ మండపంలో జరిగిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. మద్యం, ధూమపానానికి దూరంగా ఉండాలని సూచించారు. ప్రతి రోజూ క్రమం తప్పకుండా వ్యాయామం చేయాలన్నారు. సీఐ కె.గిరిబాబు, క్లబ్ ప్రతినిధులు రామకోటేశ్వరరావు, రఘురాం, కాశీ, శివరామకృష్ణ, రాఘవ, శేషారావు తదితరులు పాల్గొన్నారు.

తోటలో ఇసుక.. అమ్మకో ఎంచక్కా

జి.కొండూరు, న్యూస్‌టుడే: బుడమేరు పరివాహక ప్రాంతం ఇసుక అక్రమ రవాణాదారులకు వరంగా మారింది. దీంతో వెల్లటూరులో కొందరు ఎటువంటి అనుమతులు లేకుండా రేయింబవళ్లూ మేట వేసిన ఇసుకను దోచుకుంటూ సొమ్ము చేసుకుంటున్నారు. గ్రామంలోని జగనన్న లేఔట్ పక్కనే ఉన్న మామిడితోటలో వరదల కారణంగా బుడమేరు ఇసుక మేట వేసింది. ఇదే అదునుగా అక్రమార్కులు పదుల సంఖ్యలో ట్రాక్టర్లను ఏర్పాటు చేసుకుని ట్రక్కు రూ.3 వేలు చొప్పున విక్రయిస్తూ అక్రమార్జనకు పాల్పడుతున్నారని తెలిసింది. ఇలా బహిరంగంగా ఇసుక దందా చేస్తున్న అధికారులు ఎవరూ ఆ వైపు కన్నెత్తి చూడడంలేదని స్థానికులు అనుకుంటున్నారు.ఆ తోట కూడా బుడమేరు కట్ట పక్కనే ఉండడంతో అందులోని ఇసుకనూ అక్రమ రవాణా చేస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి.

మామిడితోటలో గుట్టుగా సాగుతున్న తరలింపులు

వానొస్తే జలమయమే..!

వీధుల్లో నీరు నిలిచి ప్రజల అవస్థలు ★ పూడికలు తీయకనే దుస్థితి

కొండపల్లి, న్యూస్‌టుడే: వాన కురిస్తే చాలు కొండపల్లి వీధులు జలమయంగా మారిపోతున్నాయి. కొండవాగుతో పాటు ఎగువ ప్రాంతాల నుంచి వచ్చే నీటితో కాలువలు నిండి రహదారులు చెరువులుగా మారుతున్నాయి. కాలువల్లో పూడికలు తీయకపోవడంతో నెలకొన్న ఈ పరిస్థితి వరదల సమయంలో మరింత క్లిష్టతరంగా మారింది. కొండపల్లిలోని అన్ని కాలువల్లో రాళ్లు, మురుగు పేరుకుపోయి పైకి వస్తున్నాయి. దీంతో కొంత వర్షానికే కాలువలు పొంగుతున్నాయి. వర్షపు నీటి ఉద్ధృతికి మళ్లీ ఇళ్లు ఎక్కడ మునుగుతాయోనని పురవాసులు భయాందోళనలకు గురవుతున్నారు. ఇదిలా ఉంటే పారిశుద్ధ్య అధికారి పోస్టు రెండేళ్ల నుంచి ఖాళీగా ఉండడంతో మేస్త్రీల ఆధ్వర్యంలోనే పారిశుద్ధ్య పనులు జరుగుతున్నాయి. దీని వల్ల కొండపల్లిలో కొన్ని చోట్లకే పనులు పరిమితమయ్యాయి. శ్మశానాల్లో సైతం వర్షపు నీరు, మురుగు నిలిచిపోయి అంత్యక్రియలకు ఇబ్బందులు పడాల్సిన దుస్థితి నెలకొంది.

కాలువలో పేరుకుపోయిన మురుగు

కొద్దిపాటి వర్షానికే ఇలా.. (పాత చిత్రం)

అడిగితేనే పనులు: దయాసాగర్, కౌన్సిలర్

మురుగు నిలిచిందని, స్థానికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని చెప్పి ఒత్తిడి తీసుకవచ్చిన సందర్భంలోనే తాత్కాలిక పారిశుద్ధ్య పనులు జరుగుతున్నాయి. కొండపల్లి వ్యాప్తంగా పూడికలు తీయడంతో పాటు ఐదో డివిజన్‌లోని ముత్యాల చెరువు, ఎస్టీ కాలనీ వద్ద పరిస్థితి అత్యంత దయనీయం. అక్కడి పరిస్థితిపై శాశ్వత నిర్ణయం తీసుకొని పక్కా డ్రెయినేజీ నిర్మించాలి. యుద్ధప్రాతిపదికన ఈ పనులు చేయగలిగితేనే వర్షపు నీరు, మురుగు నీరు దిగువ భాగానికి వెళ్తాయి.

ప్రాధాన్య క్రమంలో చేస్తాం : పవన్, పారిశుద్ధ్య మేస్త్రీ

కాలువల్లో పూడికలు తీయాల్సి ఉంది. బుడమేరు వరదతో పాటు, అంతకు ముందు రోజు కురిసిన వర్షానికి కొండవాగు గతంలో ఎన్నడూ లేనంతగా వచ్చింది. అనేక ప్రాంతాల్లో పారిశుద్ధ్య సమస్య తలెత్తింది. అధికారుల ఆదేశాల మేరకు పూడికలు మొదలుపెడతాం.

సర్వసభ్య సమావేశం నేడు

కొండపల్లి, న్యూస్‌టుడే: ఇబ్రహీంపట్నం మండల సర్వసభ్య సమావేశం సోమవారం నిర్వహించనున్నట్లు రామకృష్ణనాయక్ తెలిపారు. మండల పరిషత్ కార్యాలయంలో మధ్యాహ్నం రూరల్ గ్రామ సర్పంచులు, ఎంపీటీసీలు, వివిధ శాఖల అధికారులు పాల్గొంటారని తెలిపారు.

కొత్తరెడ్డిగూడెంలో దొంగల హల్‌చల్

రెడ్డిగూడెం : కొత్తరెడ్డిగూడేనికి చెందిన గుదిబండ వెంకట నరసమ్మ ఇంటివద్దకు ఆదివారం ఉదయం బైక్‌పై ఇద్దరు గుర్తు తెలియని వ్యక్తులు వచ్చి చోరీకి యత్నించారు. ఆమె భయంతో కేకలు వేయగా ఆ దుండగులు విస్సన్నపేట వైపు పారిపోయారు. పోలీసులకు సమాచారం రావడంతో వాళ్లు వచ్చి విచారించారు. ఎలాంటి కేసు నమోదు కాలేదన్నారు.

చరవాణి చోరీ

జి.కొండూరు: మండలంలో సినిమా ఫక్కీలో చరవాణి చోరీ జరిగింది. పోలీసుల సమాచారం మేరకు శనివారం సాయంత్రం చెవుటూరు బైపాస్ సమీపంలో గుర్తుతెలియని వ్యక్తులు ద్విచక్రవాహనంపై వెళ్తూ వెంకటాపురానికి చెందిన దొంతిరెడ్డి పాపిరెడ్డి సెల్‌ఫోన్‌ను పై జేబులో నుంచి చాకచక్యంగా చోరీ చేశారు. ఆయన ఆదివారం వేరే ఫోన్‌లో అతని ఫోన్‌పే ఖాతాను తెరచి చూడగా రూ.17 వేలు బదిలీ చేసుకున్నట్లు తెలిసింది. జి.కొండూరు ఎస్సై సతీష్‌కుమార్‌ను ఆశ్రయించగా దర్యాప్తు చేస్తున్నారు.

వినాయక ఊరేగింపులో వివాదం

జి.కొండూరు, న్యూస్‌టుడే: చెరువుబజార్ వినాయకుడి ఊరేగింపులో వివాదం చోటుచేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం ఆదివారం రాత్రి నిర్వహించిన గణపతి నిమజ్జనంలో నిర్వాహకులు అసభ్యకర పాటలు, నృత్యాలతో ఊరేగింపు చేస్తుండగా పోలీసులు అక్కడికి అలా చేయొద్దని కార్యక్రమాన్ని నిలిపి కంప్యూటర్ స్పీడ్‌ను చేసుకున్నారు. దీంతో యువకులు నిరసనకు దిగారు. విషయం తెలుసుకున్న నందిగామ ఏసీపీ రవికిరణ్ అక్కడికి చేరుకుని యువకులను మందలించి కంప్యూటర్ వారికిచ్చి సంప్రదాయ పద్ధతిలో ఊరేగింపు చేసుకోవాలని సూచించారు.



కర్ర చేతబట్టి.. తెల్లార్లు కాపలా పెట్టి

కర్రకు వస్త్రం కట్టుకుని కాపలాగా నిల్చున్న రైతు శీలం రామయ్య

ఆరబెట్టిన బియ్యాన్ని తింటున్న కోతులు

వనాల్లో కోతులు జనాల్లోకి రావడంతో అన్నదాతలకు అగచాట్లు తప్పడంలేదు. పండించిన పంటను ఎక్కడ ఆరబెట్టుకున్నా కోతిమూకల నుంచి రక్షణ లేక విలవిలలాడుతున్నారు. ఖరీఫ్ సీజన్‌లో పెసర దిగుబడులు అంతంత మాత్రంగా ఉండగా..వచ్చిన కొద్ది పంటనూ స్థానిక వ్యవసాయ మార్కెట్‌కు తరలించి, ఆరబెట్టుకుంటున్న రైతులను తెల్లారుజాము నుంచే కోతులు తిప్పలు పెడుతున్నాయి. దీంతో వారంతా కర్రలు చేతబట్టి రేయింబవళ్లూ కాపలా కాస్తున్నారు.

– న్యూస్‌టుడే, మైలవరం

రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి

తిరువూరు, న్యూస్‌టుడే: స్థానిక బైపాస్‌రోడ్డులో జాతీయ రహదారిపై ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ యువకుడు మృతి చెందగా, మరొకరు గాయపడ్డారు. పోలీసుల వివరాల ప్రకారం..పట్టణ పరిధిలోని భగత్‌సింగ్‌నగర్‌కు చెందిన ముంగి గోపి (22), మణికంఠతో కలిసి ద్విచక్ర వాహనంపై ముత్తగూడెం వైపు నుంచి వస్తుండగా..ఎదురుగా వస్తున్న కారు ఢీకొంది. ఈ ఘటనలో గోపి అక్కడికక్కడే మరణించగా..తీవ్రంగా గాయపడిన మణికంఠను చికిత్స నిమిత్తం ప్రభుత్వ ఆస్పత్రిలో చేర్పించారు. పరిస్థితి విషమంగా ఉండడంతో ప్రాథమిక చికిత్స అనంతరం విజయవాడ తరలించారు. పోస్టుమార్టం నిమిత్తం గోపి మృతదేహాన్ని ఆస్పత్రికి తరలించారు. ఎస్సై సత్యనారాయణ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



(c) eenadu

విజయవాడ తూర్పు

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM
80085 74652

❖ నాలుగో డివిజన్ శ్రీనివాసనగర్ బ్యాంకు కాలనీ వీర కాకాని రోడ్డులోని సైడు కాలువల్లో మురుగు పోవడం లేదని, దుర్వాసన వస్తుందంటూ స్థానిక నివాసి వెంకటేశ్వరరావు శానిటరీ అధికారి జానకి రామ్ దృష్టికి తీసుకెళ్లారు. ఆయన సిబ్బందితో పూడిక తీయించారు.

❖ 12వ డివిజన్ అయ్యప్పనగర్ 12-52/99 విద్యుత్ స్తంభానికి దీపం లేదని స్థానిక నివాసి నాంచారయ్య ఏఈ నారాయణ దృష్టికి తీసుకెళ్లారు. ఆయన కొత్త దీపాన్ని ఏర్పాటు చేయించారు.

? ఆటోనగర్ గేటు ఎదురుగా ఉన్న అయ్యప్పనగర్ శివాజీ వీధిలో భూగర్భ డ్రైనేజీ మ్యాన్‌హోల్ పొంగుతోంది - **శివప్రసాద్**
✔ పూడిక తీయిస్తాం - **జశ్వంత్, ఏఈ**
– న్యూస్‌టుడే, కరెన్సీనగర్

స్పందనకు వందనం

సౌత్ ఏసీపీ బంగార్రాజుకు సత్కారం

సీతారాంపురం, న్యూస్‌టుడే: పద్మశాలి సంఘం తరఫున కోస్తాంధ్ర పద్మశాలి సంఘం రాష్ట్ర కార్యదర్శి కోసూరి సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో పలువురు సంఘీలతో కలిసి విజయవాడ సౌత్ ఏసీపీ ఉడత బంగార్రాజుని ఆదివారం ఆయన కార్యాలయంలో సత్కరించారు. సంఘ నాయకులు కొల్లి మాణిక్యాలరావు, త్రిమూర్తులు, వానపల్లి తలియా, చలపతిరావు, రాము, లక్ష్మణ, సూరిబాబు, పలువురు నగర సంఘ నాయకులు పాల్గొన్నారు.

ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక నేడు

భవానీపురం, న్యూస్‌టుడే: నగరపాలక సంస్థ పరిధిలోని సమస్యలను తెలిపేందుకు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో సోమవారం దరఖాస్తు చేసుకోవాలని కమిషనర్ ధ్యానచంద్ర ఓ ప్రకటనలో తెలిపారు. నగరపాలక సంస్థ పరిధిలోని మూడు జోనల్ కార్యాలయాలు, విజయవాడ నగరపాలక సంస్థ కార్యాలయంలో ప్రజలు సోమవారం ఉదయం పది గంటల నుంచి తమ ఫిర్యాదులను అందించవచ్చని తెలిపారు.

శివారు కాలనీల్లో ప్రధాన డ్రెయిన్ల ప్రక్షాళన

కరెన్సీనగర్, న్యూస్‌టుడే: ఎంత వానొచ్చినా రోడ్లపై నీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకుంటామని, శివారు కాలనీల్లో ప్రధాన డ్రెయిన్లను ప్రక్షాళన చేస్తామని శాసనసభ్యుడు గద్దె రామ్మోహన్ అన్నారు. వరద సమయంలో విధులకు హాజరవుతూ రోడ్డు ప్రమాదానికి గురైన 12 మంది పారిశుద్ధ్య కార్మికులకు డివిజన్‌లోని అన్ని కాలనీల సంఘాలు అందించిన రూ.2,14,501ను ఆదివారం స్థానిక ఓంకార్ కల్యాణ మండపంలో గద్దె పంపిణీ చేశారు. తీవ్రంగా గాయపడిన వారికి రూ.30 వేలు, పాక్షికంగా గాయపడిన వారికి రూ.16 వేల చొప్పున అందజేశారు. గద్దె మాట్లాడుతూ... ప్రమాదానికి గురైన కార్మికులకు కాలనీవాసులు సాయం చేయడం అభినందనీయమన్నారు. వర్షాలతో కాలనీలు నీటమునిగి ప్రజలు అవస్థలు పడ్డారని, దీనిని దృష్టిలో పెట్టుకునే 2014లో అప్పటి సీఎం చంద్రబాబు రూ.472 కోట్లతో వర్షాకాల డ్రెయిన్ల నిర్మాణం చేపట్టారని తెలిపారు. తర్వాత వచ్చిన వైకాపా ప్రభుత్వం గుత్తేదారుడిని వెళ్లగొట్టిందని అన్నారు. ఫలితంగా డ్రెయిన్ల నిర్మాణం అసంపూర్తిగా మిగిలినట్లు తెలిపారు. పంట కాలువ, పుల్లేటికట్ట డ్రెయిన్ల అభివృద్ధి పనులు త్వరలో ప్రారంభిస్తారని పేర్కొన్నారు. కార్పొరేటర్ జాస్తి సాంబశివరావు, గొల్లపూడి నాగేశ్వరరావు, ఎంసీ దాసు, కార్పొరేటర్లు దేవినేని అపర్ణ, ముమ్మనేని ప్రసాద్, పాతూరి సాంబశివరావు, కాలనీల పెద్దలు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం అందజేస్తున్న ఎమ్మెల్యే రామ్మోహన్, ఎంసీ దాస్, జాస్తి తదితరులు

యథేచ్ఛగా ఆక్రమణలు

భూపేష్‌గుప్తానగర్ వద్ద అక్రమ నిర్మాణం

కృష్ణలంక, న్యూస్‌టుడే

కృష్ణలంక, రాణిగారితోట ప్రాంత ప్రజానీకాన్ని వరద ముంపు నుంచి కాపాడేందుకు నిర్మించిన కరకట్టపై యథేచ్ఛగా అక్రమ నిర్మాణాలు వెలుస్తున్నా... సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే 20, 21వ డివిజన్ల పరిధిలోని రణదివేనగర్, 17, 18 డివిజన్ల పరిధిలోని తారకరామానగర్ కరకట్టలు ఆక్రమణలతో నిండిపోయాయి. సుమారు 40 అడుగుల మేర ఉండాల్సిన కరకట్టని దాదాపు ఆక్రమించుకున్నారు. ఇప్పుడు 16వ డివిజన్ పరిధిలోని భూపేష్‌గుప్తానగర్ కరకట్ట దిగువ అక్రమ నిర్మాణాలు వెలుస్తున్నాయి. కరకట్ట అంచుకు ఆనుకుని నివాసాలు నిర్మించుకున్న వారు తమ పక్కన ఉన్న కొద్దిపాటి స్థలాలను గజాల చొప్పున పెద్ద మొత్తానికి విక్రయిస్తున్నారు. కొనుగోలు చేసిన వారు కరకట్టను తొలిచి నిర్మాణాలు చేపడుతున్నారు. కరకట్ట ఆక్రమిస్తూ పోతే రాకపోకలకు ఇబ్బందులు తప్పవని స్థానికులు ఆందోళన చెందుతున్నారు. కరకట్టను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ఆక్రమణలను, అక్రమ నిర్మాణాలను అరికట్టాల్సిన పట్టణ ప్రణాళికా విభాగం అధికారులు నిర్లిప్తంగా వ్యవహరిస్తున్నందునే వాటికి అడ్డుకట్ట పడటం లేదని ప్రజలు అంటున్నారు. ఇప్పటికే నగర పాలక సంస్థ భూపేష్‌గుప్తానగర్ కరకట్టపై ప్రహరీ నిర్మించి మట్టి నింపి పచ్చదనం పెంపొందించేలా కార్యాచరణ చేపట్టిన క్రమంలో అక్రమ నిర్మాణాలకు అడ్డుకట్ట వేయాలని ప్రజలు కోరుతున్నారు.

ప్రహరీ నిమిత్తం వేసిన పిల్లర్లు

ఆంక్షలు లేకుండా నిరుద్యోగ భృతి ఇవ్వాలి

విజయవాడ (గాంధీనగర్), న్యూస్‌టుడే: రాష్ట్రంలో నిరుద్యోగ యువతకు ఎటువంటి ఆంక్షలు లేకుండా రూ.3 వేల భృతి ఇవ్వాలని ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు పరుచూరి రాజేంద్రబాబు డిమాండ్ చేశారు. సమాఖ్య నగర సమితి ఆధ్వర్యంలో ఆదివారం హనుమాన్‌పేటలో నిర్వహించిన నిరసనలో ఆయన మాట్లాడారు. వంద రోజులు గడుస్తున్నా కూటమి ప్రభుత్వం నిరుద్యోగ భృతిపై విధివిధానాలు ప్రకటించలేదని, నిరుద్యోగులు ఆందోళన చెందుతున్నారన్నారు. ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న రెండు లక్షలపైగా ఉన్న పోస్టులకు వెంటనే నోటిఫికేషన్ జారీ చేయాలని కోరారు. సమాఖ్య నాయకులు షేక్ సుభానీ, లంకే సాయి, కంచర్ల భరత్, లంకా గోవిందరాజులు, మోహనప్రసాద్, హనుమంతరావు, రవికుమార్, మురళి, దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదాల నివారణకు చర్యలు

మొగల్రాజపురం (విజయవాడ సిటీ), న్యూస్‌టుడే : ఫ్యూజ్‌బాక్సులకు రక్షణ చర్యలు చేపట్టారు. మొగల్రాజపురంలో రద్దీగా ఉండే ప్రధాన రహదార్ల పక్కన తక్కువ ఎత్తులో ఫ్యూజ్‌బాక్సులు నెలకొన్నాయి. వాటి పక్కకు వెళ్లినప్పుడు ఏ మాత్రం అజాగ్రత్తగా ఉన్నా తగిలే ప్రమాదం ఉందని స్థానికులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ సమస్యపై ఈ నెల 28న 'ఈనాడు'లో 'ఆదమరిస్తే... ప్రమాదమే' శీర్షికతో కథనం ప్రచురితమైంది. దీనిపై ఏడీఈ పి.శ్రీధర్, మొగల్రాజపురం, సూర్యారావుపేట ఏఈలు సురేష్‌బాబు, బి.వెంకట్రావు స్పందించారు. సిద్ధార్థ పబ్లిక్ పాఠశాల రోడ్డు నుంచి కెనరా బ్యాంక్‌కు వెళ్లే ప్రారంభంలో ఏర్పాటు చేసిన ఫ్యూజ్‌బాక్సు చుట్టూ రక్షణ కంచె వేయించారు.

సిద్ధార్థ పబ్లిక్ పాఠశాల రోడ్డులో ఫ్యూజ్‌బాక్సు చుట్టూ ఏర్పాటు చేసిన ఇనుప కంచె

రైతును ఆదుకుందాం

సత్యనారాయణపురం, న్యూస్‌టుడే: రైతు లేనిదే ఆహారం లేదని అన్నదాతను ప్రతి ఒక్కరు గౌరవించి ఆపదలో ఉన్నవారిని ఆదుకోవాలని ఎన్టీఆర్ జిల్లా శ్రామిక్ సత్సంగ్ అధ్యక్షులు, న్యాయవాది వి.గురునాథం అన్నారు. సత్యనారాయణపురంలో ఆదివారం జరిగిన సంఘ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇటీవల జిల్లాలో మృతి చెందిన రైతు కుటుంబాలకు సంఘం తరఫున ఆర్థిక సాయం చేయాలని సమావేశంలో నిర్ణయించినట్లు తెలిపారు. సంఘ కార్యదర్శి గౌరీశంకర్, కోశాధికారి శివరామకృష్ణ, కోటేశ్వరరావు, ఫణిశేఖర్, మేఘన తదితరులు పాల్గొన్నారు.

డ్వాక్రా సంఘాల ఘనత చంద్రబాబుదే

చుట్టుగుంట, న్యూస్‌టుడే: డ్వాక్రా సంఘాలనే చిన్న మొక్కను సీఎం చంద్రబాబు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో నాటారని, ఇప్పుడు అవి మహా వృక్షాలుగా మారాయని ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ అన్నారు. ఆరో డివిజన్ బ్రహ్మానందరెడ్డి వీఎంసీ కాంప్లెక్స్ ఆవరణలో ఆదివారం ఏర్పాటు చేసిన మెప్మా బజార్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మహిళా శక్తిని గుర్తించిన మొదటి వ్యక్తి చంద్రబాబేనన్నారు. దేశంలో డ్వాక్రా సంఘాలు ఏర్పాటు చేసుకునేందుకు కేంద్రప్రభుత్వం కూడా అవకాశం కల్పించిందని గుర్తు చేశారు. తీసుకున్న రుణాలను 98 శాతం మహిళలు సకాలంలో చెల్లిస్తున్నారని పేర్కొన్నారు. మహిళలు తయారు చేసిన ఉత్పత్తులను కొనుగోలు చేసి ప్రోత్సహించాలని కోరారు. మెప్మా సీడీవో జగదీశ్వరి, సీవో కొండబాబు, సీవో రెహ్మాన్, డివిజన్ తెదేపా ఇన్‌చార్జి గంగాధర్, కార్పొరేటర్లు ముమ్మనేని ప్రసాద్, చెన్నుపాటి ఉషారాణి తదితరులు పాల్గొన్నారు.

లారీ యజమానులపై ఆర్థిక భారం

బెంజిసర్కిల్(విజయవాడ సిటీ), న్యూస్‌టుడే : ఎంతో మంది డ్రైవర్లు, క్లీనర్లు, పరోక్షంగా మెకానిక్‌లకు జీవనోపాధి కల్పిస్తున్న లారీ యజమానులపై టోల్‌ప్లాజాలు, డిజిల్ ధరలు పెంచి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తీవ్ర ఆర్థిక భారం మోపి, కార్పొరేట్ సంస్థలకు మేలు చేకూరుస్తున్నాయని సీపీఎం రాష్ట్ర మాజీ కార్యదర్శి పి.మధు అన్నారు. లారీ ఓనర్స్ అసోసియేషన్ మాజీ ప్రధాన కార్యదర్శి సుంకర రమేష్‌బాబు సంస్మరణ సభ బెంజి సర్కిల్‌లోని లారీ ఓనర్స్ అసోసియేషన్ హాలులో ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విజయవాడ నగర అభివృద్ధిలో లారీ యజమానులు, ఆటోనగర్ పారిశ్రామికవాడ పాత్ర మరువలేనిదన్నారు. సీపీఎం నాయకులు సీహెచ్ బాబూరావు, మురళీకృష్ణ, దోనేపూడి కాశీనాథ్ మాట్లాడుతూ.. ఎస్.ఎఫ్.ఐ. నాయకుడిగా రమేష్‌బాబు విద్యార్థి సమస్యలపై చేసిన పోరాటాలు చిరస్మరణీయమని అన్నారు. లారీ ఓనర్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వై.వి.ఈశ్వరరావు, జిల్లా అధ్యక్షుడు నాగమోతు రాజా, సొసైటీ అధ్యక్షుడు కె.వి.రమేష్, ఫౌండేషన్ అధ్యక్షుడు రావి గోపాలరావు తదితరులు మాట్లాడారు.

మాట్లాడుతున్న సీపీఎం నేత మధు

ఉత్సాహంగా... ఉల్లాసంగా

బెంజిసర్కిల్(విజయవాడ సిటీ), న్యూస్‌టుడే : నలంద విద్యానికేతన్ ప్రైమరీ విభాగం ఆధ్వర్యంలో ఆదివారం లిటిల్ ఛాంప్స్ ఒలింపియాడ్ పోటీలు, కార్నివాల్ నిర్వహించారు. చిన్నారులను మూడు, నాలుగు, ఐదు, ఆరు సంవత్సరాల వయసుల వారీగా విభజించారు. ఈ సందర్భంగా నిర్వహించిన నృత్యాలు, హెల్దీ బేబీషో తదితర పోటీల్లో నగరంలోని చిన్నారులు ఉత్సాహంగా పాల్గొన్నారు. కార్నివాల్‌కు చిన్నారులు, తల్లిదండ్రులు హాజరయ్యారు. విజేతలకు గ్లోబ్‌టాడ్లర్స్ పే పాఠశాల కరస్పాండెంట్ నీలిమ బహుమతులు అందజేశారు. ప్రిన్సిపల్ మాదల పద్మజ, ఉషారాణి పాల్గొన్నారు.

అలరించిన చిన్నారుల నృత్యాలు

పారిశుద్ధ్య కార్మికుల సేవలు మరువలేనివి

భవానీపురం, న్యూస్‌టుడే: వరద సమయంలో పారిశుద్ధ్య కార్మికులు అందించిన సేవలు మరువలేనివని తెదేపా రాష్ట్ర నాయకులు నాగుల్‌మీరా పేర్కొన్నారు. పశ్చిమ నియోజకవర్గంలోని పలు డివిజన్లకు చెందిన పారిశుద్ధ్య కార్మికులకు ఆదివారం దుప్పటి, చెప్పులు, టవల్, తదితర సామగ్రి ఉన్న కిట్‌ను స్థానిక తెదేపా కార్యాలయంలో అందజేశారు. నాగుల్‌మీరా మాట్లాడుతూ.. విపత్తు సమయంలో కార్మికులు బాధ్యతగా వ్యవహరించి ప్రజలకు సాయం అందించారని వెల్లడించారు. భాజపా ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు అడ్డూరి శ్రీరాం మాట్లాడుతూ.. వరద బాధితులను ఆదుకునేందుకు పశ్చిమ శాసనసభ్యుడు సుజనాచౌదరి, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు స్పందించారని వెల్లడించారు. నాయకులు సోమినాయుడు, నరేంద్ర, విజయ్ పాల్గొన్నారు.

వేగ నిరోధకాలు వేయండి

కరెన్సీనగర్, న్యూస్‌టుడే: మూడో డివిజన్ కరెన్సీనగర్ ప్రధాన వీధి నుంచి రామవరప్పాడు సరిహద్దు మలుపు వద్ద వేగనిరోధకాలు లేకపోవడంతో ప్రమాదాలు జరుగుతున్నాయి. ఈ జంక్షన్‌లో ఇబ్బడిముబ్బడిగా తినుబండారాల బళ్లు ఏర్పాటు చేయడంతో ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడుతోంది. టిఫిన్‌కు వచ్చే వాహనాలు రోడ్డు పైనే ఆపడంతో పాఠశాల బస్సులు, విద్యార్థులతో వెళ్లే ఆటోలు ట్రాఫిక్‌లో చిక్కుకుంటున్నాయి. ఈ ప్రాంతంలో వేగనిరోధకాలు ఏర్పాటు చేయాలని ప్రతిపాదనలున్నా మున్సిపల్ అధికారులు పట్టించుకోవడం లేదు.

కరెన్సీనగర్‌లో ప్రమాదకర మలుపు

కీర్తిలాల్స్ డైరెక్టర్ సూరజ్‌కు అవార్డు

విజయవాడ సిటీ, న్యూస్‌టుడే : నాణ్యమైన వజ్రాభరణాలను అందిస్తూ వినియోగదారుల ఆదరణ, నమ్మకాన్ని పొందడంతో పాటు నూతన డిజైన్లు, నవ్య ఆవిష్కరణలు చేస్తున్న కీర్తిలాల్స్ జ్యువెలరీ డైరెక్టర్ సూరజ్ శాంతకుమార్‌కు ఆల్ ఇండియా జెమ్ అండ్ జ్యువెలరీ డొమెస్టిక్ కౌన్సిల్ ఇచ్చే 'ఐకాన్ ఆఫ్ ది జ్యువెలరీ ఇండస్ట్రీ-2024' పురస్కారం లభించింది. ముంబాయిలోని జియో కన్వెన్షన్ ట్రేడ్ సెంటర్‌లో నిర్వహించిన ఇండియా జెమ్ అండ్ జ్యువెలరీ షో(జీజేఎస్) వేదికలో పురస్కారాన్ని అతిథులు నుంచి ఆయన అందుకున్నారు. డైమండ్, ఆభరణాల రంగానికి చేసిన సేవలకుగాను పురస్కారం లభించిందని సూరజ్ శాంతకుమార్ తెలిపారు.

అతిథుల నుంచి అవార్డు అందుకుంటున్న శాంతకుమార్

దత్త ఆశ్రమంలో ఉచిత వైద్య శిబిరం

పరీక్షలు చేస్తున్న సిబ్బంది

పటమట, న్యూస్‌టుడే: పటమట గణపతి సచ్చిదానంద ఆశ్రమంలో లివ్ హాస్పిటల్ సహకారంతో ఉచిత వైద్య శిబిరం ఆదివారం నిర్వహించారు. ప్రముఖ గుండె వైద్య నిపుణుడు నరసింహారావు ఆధ్వర్యంలో సుమారు 220 మంది రోగులకు ఉచితంగా రక్త, ఈసీజీ పరీక్షలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. కాలానుగుణంగా ఆహార పద్ధతులు మార్చుకోవాలని సూచించారు. హృదయ రోగాలను నివారించాలంటే వ్యాయామం చేయాలన్నారు. దత్త ఆశ్రమ నిర్వాహకులు పాల్గొన్నారు.

ప్రేక్షకాదరణతోనే కళా సంస్థల మనుగడ

మొగల్రాజపురం(విజయవాడ సిటీ), న్యూస్‌టుడే : ప్రేక్షకాదరణతోనే కళా సంస్థల మనుగడ సాధ్యమని ఆధ్యాత్మికవేత్త వేముల హజరత్తయ్య గుప్తా అన్నారు. జేఎంఎస్ నాట్య వేద అకాడమీ ఆఫ్ మ్యూజిక్, డ్యాన్స్ వార్షికోత్సవం ఆదివారం రాత్రి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొన్నేళ్లుగా జేఎంఎస్ నాట్య వేద సంస్థ సామాజిక స్పృహను రేకెత్తించే రూపకాలు చేసి కళాప్రియులను రంజింపజేస్తోందని ప్రశంసించారు. ఆకాశవాణి విజయవాడ కేంద్రం ప్రోగ్రాం హెడ్ బి.వెంకటేశ్వర్లు, వెంపాటి శ్రీసాయి, విశ్రాంత ప్రొహిబిషన్ ఉప కమిషనర్ మామిళ్ళపల్లి ఆదిశేషు, అసోసియేట్ ప్రొఫెసర్ కమ్ముల శేషుకుమార్ తదితరులు మాట్లాడారు. జంగం చక్రవర్తి పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన నృత్యాలు అలరించాయి.

మాట్లాడుతున్న హజరత్తయ్య గుప్తా

నిబద్ధత కలిగిన నాయకుడు నూకరాజు

మాట్లాడుతున్న ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్, వేదికపై మాజీ ఎమ్మెల్సీ జల్లి విల్సన్, దోనేపూడి శంకర్, వనజ తదితరులు

చుట్టుగుంట, న్యూస్‌టుడే: క్రమశిక్షణ, నిబద్ధత కలిగిన కమ్యూనిస్టు నాయకుడు పందిరి నూకరాజు అని ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ అన్నారు. ఇటీవల మరణించిన సీపీఐ నగర కౌన్సిల్ సభ్యుడు, విశాలాంధ్ర పూర్వ ఉద్యోగి నూకరాజు సంస్మరణ సభ ఆదివారం చుట్టుగుంటలోని విశాలాంధ్ర ప్రాంగణంలో నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ... మొగల్రాజపురంలోని కొండ ప్రాంత ప్రజల సమస్యల పరిష్కారానికి ఆయన కృషి చేశారని పేర్కొన్నారు. మాజీ ఎమ్మెల్సీ జెల్లి విల్సన్ మాట్లాడుతూ ఎర్ర సైనికుడిగా కమ్యూనిస్టు పార్టీ నిర్మాణానికి కృషి చేశారన్నారు. సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యురాలు అక్కినేని వనజ, ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి దోనేపూడి శంకర్, నగర కార్యదర్శి జి.కోటేశ్వరరావు ప్రసంగించారు. కార్యక్రమానికి సీపీఐ ఆరో డివిజన్ కార్యదర్శి పడాల కనకారావు అధ్యక్షత వహించారు. ముందుగా నూకరాజు చిత్రపటానికి నివాళులర్పించారు.

కరాటే బెల్ట్ పరీక్షల్లో ఉత్తీర్ణత

విజయవాడ క్రీడలు, న్యూస్‌టుడే: జపాన్ క్యూ లెవెల్ కరాటే బెల్ట్ పరీక్షల్లో ఉత్తీర్ణులైన విద్యార్థులకు ఎన్టీఆర్ఎఫ్ 10వ బెటాలియన్ డిప్యూటీ కమాండెంట్ జఫ్రుల్ ఇస్లాం ముఖ్యఅతిథిగా హాజరై ధ్రువపత్రాలు, బెల్ట్‌లు అందజేశారని జపాన్ కరాటే రాష్ట్ర చీఫ్ ఇన్‌స్ట్రక్టర్ కొడాలి రవిబాబు తెలిపారు. 10వ బెటాలియన్ ఎన్టీఆర్ఎఫ్ ప్రధాన శిబిరంలో ఆదివారం జరిగిన పరీక్షల అనంతరం ఆయన విద్యార్థులనుద్దేశించి మాట్లాడారు. గౌరవ అతిథిగా హాజరైన డీసీ/ఎస్ఎంహో డాక్టర్ ఇ.హరీష్ ఉత్తీర్ణులైన విద్యార్థులను అభినందించారు. కార్యక్రమంలో చీఫ్ ఇన్‌స్ట్రక్టర్ రవిబాబు, ఇన్‌స్ట్రక్టర్ కొడాలి సాగరిక, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ప్రతిభ చూపిన విద్యార్థులతో అతిథులు జఫ్రుల్ ఇస్లాం, హరీష్ తదితరులు



(c) eenadu

నందిగామ

• నందిగామ • జగ్గయ్యపేట

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

జగ్గయ్యపేట: 8008 574714, నందిగామ: 8008 574713

★ నందిగామ శివారు అనాసాగరంలో బోరు పని చేయట్లేదు. నీటికి ఇబ్బందిపడుతున్నట్లు స్థానికులు మున్సిపల్ ఏఈ ఫణిశ్రీనివాసరావు దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన ఆయన మరమ్మతులు చేయించారు.

★ స్థానిక 9వ వార్డు టీబీ రోడ్డులో మరం బావి వద్ద తాగునీరు వృథాగా పోతోందని స్థానికులు కమిషనర్ రమణబాబుకు ఫిర్యాదు చేశారు. ఆయన స్పందించి పైపులైన్‌కు మరమ్మతులు ప్రారంభించారు.

★ గాంధీసెంటర్ నుంచి రథం సెంటర్ వెళ్లే రోడ్డులో చెత్తకుండీలు నిండిపోయాయి. తొలగించాలని కమిషనర్ రమణబాబు దృష్టికి స్థానికులు తీసుకెళ్లగా... ఆయన కార్మికులను పంపించి శుభ్రం చేయించారు.

★ రథం సెంటర్ నుంచి రామన్నపేట వైపు వెళ్లే ఆర్‌అండ్‌బీ రోడ్డుపై గుంతలు పడ్డాయని నందిగామకు చెందిన సీహెచ్ శ్రీనివాసరావు మున్సిపల్ ఏఈ ఫణిశ్రీనివాసరావు దృష్టికి తీసుకెళ్లగా.. పరిశీలించి చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు.

నందిగామ, న్యూస్‌టుడే

చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం

నందిగామ గ్రామీణం: దాములూరులో ఆదివారం రైతులు, తెదేపా నాయకులు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. వైరా, కట్టలేరు వరదకు పంట నష్టపోయిన రైతులకు కూటమి ప్రభుత్వం నష్టపరిహారాన్ని బ్యాంకు ఖాతాలకు జమ చేసినందుకు సీఎంతో పాటు ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్, ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య, ఎంపీ కేశినేని శివనాథ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. గ్రామంలో 273 ఎకరాలకు పంట నష్టపరిహారం మంజూరైంది. నాయకులు చల్లా తులసీరావు, గింజుపల్లి శ్రీనివాసరావు, నేలవెళ్లి సిద్ధార్థ, చెరుకూరు సాంబశివరావు, కొంకపాక వెంకటనర్సయ్య, హనుమంతరావు, బత్తుల వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

40 కుటుంబాలకు లయన్స్ క్లబ్ చేయూత

పట్టణంలోని చాకలి బజార్, చింతలతోపులో ఇటీవల వరద ముంపునకు గురైన 40 కుటుంబాలకు లయన్స్‌క్లబ్ తరపున దుస్తులు, దుప్పట్ల కిట్లను ఆదివారం పంపిణీ చేశారు. శ్రీరాంబదరీనారాయణ, బి. రవికుమార్, కొమ్మవరపు కరుణాకర్, ఎస్‌పీవీ సత్యనారాయణ, మోహన్‌బాబు, నారాయణరెడ్డి, ప్రసాద్, శ్రీనివాస్ పాల్గొన్నారు. - న్యూస్‌టుడే, జగ్గయ్యపేట

అందాల నెలవు.. సౌకర్యాలు కరవు

జగ్గయ్యపేట, న్యూస్‌టుడే

చెరువు మధ్యలో బుద్ధుడి విగ్రహం

జగ్గయ్యపేట ఊర చెరువు మధ్యలో నిర్మించిన బుద్ధవిహార్ ఒక వైపు అందాలతో అలరిస్తుండగా.. మరోవైపు అసౌకర్యాలతో సతమతమవుతోంది. పదేళ్ల కిందట నలభై అడుగుల ఎత్తయిన బంగారు వన్నె కలిగిన బుద్ధుని ప్రతిమ ఏర్పాటు చేసి చుట్టూ పచ్చదనాన్ని పెంపొందించారు. ప్రస్తుతం మౌలిక వసతులు లేక సందర్శకులు రావడానికి వెనకాడుతున్నారు.

★ బుద్ధవిహార్ ప్రాంగణంలో సందర్శకుల కోసం నిర్మించిన ఫుడ్ కోర్టు మూతపడింది. మూత్రశాలలు, మరుగుదొడ్లు నిర్వహణ లోపంతో కొట్టుమిట్టాడుతున్నాయి. వాటిపై పురపాలక అధికారులు దృష్టి సారించడం లేదు. ఇటీవల దానికి సమీపంలోని మున్సిపల్ పార్క్‌లో మౌలిక సదుపాయాలు కల్పించారు. బుద్ధవిహార్ గురించి మాత్రం పట్టించుకోవడం లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అందాలతో కనువిందు చేస్తున్నందున యువత, పిల్లలు, వారి తల్లిదండ్రులు దీనిని సందర్శిస్తుంటారు. అక్కడ వారికి అల్పాహారాలు, తినుబండారాలు, శీతలపానీయాలు, తాగునీటి వసతి కల్పిస్తే మరింత ఆదరణ పొందుతుంది. పైగా మూత్రశాలలు, మరుగుదొడ్లు సౌకర్యవంతంగా లేకపోవడం ప్రతిబంధకంగా మారుతోంది. గతేడాది అదే ఆవరణలో నిర్మించిన ధ్యాన మందిరానికి సాధకులు పెరుగుతున్న నేపథ్యంలో బుద్ధవిహార్‌లో సౌకర్యాలు మెరుగుపరిస్తే సందర్శకుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉంటుంది. పురపాలక సంఘం దీనిని ఆదాయ వనరుగా మార్చుకొనే అవకాశం ఉన్నా... ఆ దిశగా అడుగులు పడటం లేదు. ఎమ్మెల్యే తాతయ్య స్పందించి బుద్ధవిహార్ అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని పట్టణ వాసులు కోరుతున్నారు.

జిల్లా న్యాయమూర్తి ఉప కారాగారం పరిశీలన

జిల్లా జడ్జి అరుణసారికకు పుష్పగుచ్ఛం ఇస్తున్న న్యాయవాదులు

నందిగామ, న్యూస్‌టుడే: నందిగామ సబ్‌జైలును జిల్లా జడ్జి అరుణసారిక ఆదివారం పరిశీలించారు. రిమాండ్ ఖైదీలతో సమావేశమయ్యారు. వారి సమస్యలను ఆడిగి తెలుసుకున్నారు. ఖైదీలకు అవసరమైతే ఉచితంగా న్యాయవాదులను కేటాయిస్తామని, వైద్య సౌకర్యాలు కల్పిస్తామని చెప్పారు. భోజనం ఎలా ఉందని ప్రశ్నించారు. అనంతరం సబ్‌కోర్టును సందర్శించారు. న్యాయవాదులతో సమావేశమయ్యారు. న్యాయవాదుల సమస్యలు తెలుసుకున్నారు. బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు ఆమెను ఘనంగా సన్మానించారు. న్యాయమూర్తులు లక్ష్మీ రాజ్యం, షేక్ రియాజ్, రేష్మా, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు నండ్రు బాబువిద్యాసాగర్, ఏపీపీ రంగారావు, న్యాయవాదులు పాల్గొన్నారు.

అండర్-19 క్రికెట్ టోర్నీకి ఎంపిక

లక్ష్మీఅపర్ణ, లక్ష్మీలోహితలను సన్మానిస్తున్న ఎమ్మెల్యే సౌమ్య

నందిగామ, న్యూస్‌టుడే: అండర్-19 మహిళా క్రికెట్ టీ-20 జట్టుకు ఎన్టీఆర్ జిల్లా నుంచి పోపూరి లక్ష్మీఅపర్ణ ఎంపికవడం నందిగామ ప్రాంతానికి గర్వకారణమని ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య తెలిపారు. స్థానిక కాకానినగర్‌లోని ఎమ్మెల్యే కార్యాలయంలో ఆదివారం జట్టుకు ఎంపికైన లక్ష్మీ అపర్ణ, సోదరి లక్ష్మీలోహితలకు ఆమె శాలువా కప్పి ప్రత్యేకంగా అభినందించారు. ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. తెదేపా నాయకులు దాసరి ఏసుప్రభు, మాజీ సర్పంచి పీఎన్‌రావు పాల్గొన్నారు.

సూపర్-6 పథకాలు అమలు చేస్తాం

రహదారి పనులు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే సౌమ్య

నందిగామ గ్రామీణం, న్యూస్‌టుడే: ప్రజా సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య పేర్కొన్నారు. ఆదివారం పెద్దవరం, చెర్వుకొమ్ములపాలెం గ్రామాల్లో ఎన్ఆర్‌జీఎస్ నిధులు రూ.35 లక్షలతో నిర్మించే సిమెంటు రహదారులు, డ్రెయిన్ల నిర్మాణ పనులకు, క్రక్స్ బయోటెక్ పరిశ్రమ సహకారంతో నిర్మించే శుద్ధ జలం ప్లాంట్‌కు ఆమె శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. సూపర్-6 పథకాలను అమలు చేస్తామని చెప్పారు. రాష్ట్రాన్ని అభివృద్ధి చేయడమే లక్ష్యంగా సీఎం చంద్రబాబు పనిచేస్తున్నారని తెలిపారు. వైకాపాను వీడిన ఎంపీటీసీ సభ్యురాలు చిలకమ్మ, ఆ పార్టీ నాయకులు నాగులు నాయక్, కొండా నాయక్, వెంకటరమణ, సైదాకు కండువాలు కప్పి తెదేపాలోకి ఆహ్వానించారు. తెదేపా నాయకులు వీరంకి వీరాస్వామి, ఇంటూరి సీతారామయ్య, జమళ్లమూడి విష్ణు, కుటుంబరావు, గర్మిడి సురేష్, కడియాల శేఖర్, కోటేశ్వరరావు పాల్గొన్నారు.

కొలికపూడిని కట్టడి చేయండి

జగ్గయ్యపేట, న్యూస్‌టుడే: పాత్రికేయులపై దుర్భాషణలు, దౌర్జన్యానికి పాల్పడుతున్న తిరువూరు ఎమ్మెల్యే కొలికిపూడి శ్రీనివాసరావును కట్టడి చేయాలని ఏపీఎంపీఏ జర్నలిస్ట్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు వీర్లశ్రీరామ్, కార్యదర్శి శాఖమూరి మల్లికార్జునరావులు తెదేపా జిల్లా అధ్యక్షుడు నెట్టెం రఘురాంని కోరారు. సంఘం ప్రతినిధులతో కలిసి నెట్టెంకు ఆదివారం వినతిపత్రం సమర్పించారు. పాత్రికేయులు, మహిళలతో అనుచితంగా ప్రవర్తిస్తూ కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారని పేర్కొన్నారు. అంతకుముందు జరిగిన జర్నలిస్టుల సంఘ సమావేశంలో పాల్గొన్న తాతయ్య మాట్లాడుతూ.. ప్రెస్‌క్లబ్ నిర్మాణానికి తన వంతు కృషి చేస్తానని హామీనిచ్చారు.

మానసిక ఒత్తిడి నియంత్రణతో ఆరోగ్యం

జగ్గయ్యపేట, న్యూస్‌టుడే: పట్టణంలోని మైత్రేయ బుద్ధ వాకర్స్, స్విమ్మర్స్, లాఫింగ్‌క్లబ్ ప్రతినిధులు ఆదివారం బుద్ధ విహార్‌లో మానసిక ఒత్తిడి నియంత్రణ కార్యక్రమం నిర్వహించారు. రెండు కిలో మీటర్ల నడక అనంతరం బుద్ధుని ప్రతిమ వద్ద జరిగిన కార్యక్రమాల్లో శ్వాస నియంత్రణ, నడక, నవ్వుల ద్వారా ఆరోగ్యాన్ని సాధించే పద్ధతులు వివరించారు. షేక్ బాజానీ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఈత శిక్షకులు పొట్లూబత్తిన పాండురంగారావు, లక్ష్మీ దంపతులతో పాటు వివిధ సంస్థల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

సొంత నిధులతో రహదారికి మరమ్మతులు

పనులు పర్యవేక్షిస్తున్న తెదేపా నాయకుడు అజయ్ కుమార్

జుజ్జూరు(వీరులపాడు), న్యూస్‌టుడే : ఇటీవల కురిసిన భారీ వర్షాలు, వరదలకు జుజ్జూరు - చట్టన్నవరం రహదారిపై భారీ గుంతలు పడ్డాయి. గతంలో ఈ రహదారి నిర్మాణానికి నిధులు మంజూరై రెండు సార్లు శంకుస్థాపన కూడా చేశారు. గత వైకాపా ప్రభుత్వ హయాంలో పనులు మొదలు పెట్టిన గుత్తేదారు, నిధుల విడుదలపై నమ్మకం లేక మధ్యలోనే నిలిపివేశారు. ప్రస్తుతం రహదారి అధ్వానంగా మారడంతో వాహనదారులు ఇబ్బందులకు గురవుతున్నారు. సమస్య తెలుసుకున్న తెదేపా నాయకుడు గురిజాల అజయ్ కుమార్ సొంత నిధులు రూ.50 వేలతో తాత్కాలిక మరమ్మతులు చేయించారు. గత నెలలో అల్లూరు-చట్టన్నవరం రహదారికి కూడా గ్రావెల్ తోలించారు.

ముంపు ప్రాంతాల సమస్యలు తీర్చండి

దుర్గాపురం వాసుల సమస్యలు తెలుసుకుంటున్న తాతయ్య

జగ్గయ్యపేట, న్యూస్‌టుడే: ఇటీవల ముంపునకు గురైన పట్టణ శివారు ప్రాంత ప్రజల సమస్యలు తీర్చాలని స్థానికులు ఎమ్మెల్యే శ్రీరాంతాతయ్యకు విన్నవించారు. దుర్గాపురం, ధనంబోడు కాలనీ, విద్యానగర్ ప్రాంతాల్లో ఆదివారం ఆయన పర్యటించారు. కొన్ని ప్రాంతాల్లో నీరు ఇంకా నిలిచి ఉందని, దోమల సమస్య తీవ్రంగా ఉందని ప్రజలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. తాగునీటి సమస్యను పరిష్కరించాలని కోరారు. పింఛన్లకు అర్హత ఉండి కూడా లబ్ధి చేకూరని వ్యక్తుల జాబితాను నాయకులు ఆయనకు అందించారు. పట్టణ తెలుగు యువత అధ్యక్షుడు వేదులాపురం సైదా, పార్టీ కార్యదర్శి మైనేని రాధ, కట్టా వెంకట నరసింహారావు, కౌన్సిలర్లు పేరం సైదేశ్వరరావు, షేక్ అస్లాం, గింజుపల్లి కృష్ణ, రహీం, జానీ, జాఫర్, నంద, బాబూరావు పాల్గొన్నారు.

క్షతగాత్రులకు తాతయ్య సేవలు: పట్టణంలోని ఎస్‌జీఎస్ కళాశాల వద్ద ఆటో, బైక్ ఢీకొన్న ప్రమాదంలో గాయపడిన ఇద్దరు యువకులను ఎమ్మెల్యే శ్రీరాంతాతయ్య స్వయంగా తన వాహనంలో తీసుకెళ్లి ప్రభుత్వాసుపత్రిలో చేర్పించారు. విజయవాడ నుంచి వస్తున్న ఆయన ప్రమాద సంఘటన చూసి తక్షణమే స్పందించి క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించారు. వైద్యులతో మాట్లాడి మెరుగైన వైద్యం అందించాలని కోరారు.

పెదమండవ రైతులకు రూ.11.25 లక్షల మంజూరు

వత్సవాయి, న్యూస్‌టుడే: పోలంపల్లి డ్యాం వద్ద భూములు కోతకు గురైన బాధిత రైతులకు ప్రభుత్వం రూ.11.25 లక్షలు మంజూరు చేస్తూ ఆదివారం ఉత్తర్వులు జారీ చేసింది. డ్యాం వద్ద ఉన్న కొత్త ఆనకట్ట 2012లో వచ్చిన వరదలకు తెగిపోవడంతో తమ భూములు కోతకు గురై పంట నష్టపోయామని ముదిగొండ మండలం పెదమండవకు చెందిన రైతులు నష్టపరిహారం కోరారు. ఈ మేరకు ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య, కలెక్టర్ సృజన గత నెలలో డ్యాంను పరిశీలించి రైతులకు నష్టపరిహారం చెల్లించాలని ప్రభుత్వానికి నివేదించారు. 18 మంది బాధిత రైతులకు చెందిన 7.20 ఎకరాలకు రూ.11,25,000 మంజూరు చేస్తూ ప్రభుత్వ ప్రత్యేక కార్యదర్శి ఆర్‌పీ సిసోడియా ఆదివారం జీవో జారీ చేశారు.



ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వహణ

చందర్లపాడు, న్యూస్‌టుడే: పున్నవల్లిలో ఆసరా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత నేత్ర వైద్య శిబిరాన్ని ఆదివారం నిర్వహించారు. విజయవాడ వాసన్ ఐ కేర్ ఆసుపత్రి వైద్యులు గ్రామస్థులను పరీక్షించి మందులు అందజేశారు. శస్త్ర చికిత్స అవసరమైన వారిని గుర్తించారు. వాసిరెడ్డి వంశీ, వేల్పుల సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

దుప్పట్ల పంపిణీ

నందిగామ, న్యూస్‌టుడే: స్థానిక ఆర్సీఎం చర్చి వద్ద పునీత సెయింట్ విన్సెంట్ డీ పాల్ పండగ మహోత్సవాలు ఆదివారం నిర్వహించారు. ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం సంఘం నిర్వాహకులు పేదలకు, ఒంటరి మహిళలు 36 మందికి దుప్పట్లు, తువ్వాళ్లు, ప్లేట్లు, గ్లాసులు పంపిణీ చేశారు. చర్చి ఫాదర్ పి.విజయ్‌కుమార్ పాల్గొన్నారు.

3 నుంచి దేవీశరన్నవరాత్రి ఉత్సవాలు

నందిగామ గ్రామీణం, న్యూస్‌టుడే: నందిగామ నెహ్రూనగర్ వేంకటేశ్వరస్వామి దేవాలయంలో అక్టోబరు 3 నుంచి దేవీశరన్నవ రాత్రి ఉత్సవాలు నిర్వహిస్తామని కమిటీ సభ్యులు ఆదివారం రాత్రి తెలిపారు.

ఎక్సైజ్ ఎస్‌ఐ మణికంఠరెడ్డి బదిలీ

జగ్గయ్యపేట గ్రామీణం, న్యూస్‌టుడే: జగ్గయ్యపేటలో ప్రోహిబిషన్, ఎక్సైజ్ ఇనస్పెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న ఎస్. మణికంఠరెడ్డి పశ్చిమగోదావరి జిల్లా తణుకు స్టేషన్‌కు బదిలీ అయ్యారు. సిబ్బంది ఆయన్ను సత్కరించారు.

తెదేపా ఫ్లెక్సీ చించివేత

దొడ్డదేవరపాడు(వీరులపాడు), న్యూస్‌టుడే : దొడ్డదేవరపాడు ఎస్సీ కాలనీ వద్ద తెదేపా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఫ్లెక్సీని శనివారం రాత్రి దుండగులు చించివేశారు. కూటమి ప్రభుత్వం పింఛను సొమ్ము రూ.3 వేల నుంచి రూ.4 వేలకు పెంచడంతో స్థానిక తెదేపా అభిమానులు ధన్యవాదాలు తెలుపుతూ ఫ్లెక్సీ ఏర్పాటు చేశారు. దానిని చించివేశారు. వైకాపాకు చెందిన వ్యక్తులపై అనుమానం వ్యక్తం చేస్తూ పోలీస్ స్టేషన్‌లో ఆదివారం తెదేపా నాయకులు ఫిర్యాదు చేశారు.

గోవుకు వైద్య సేవలు

నందిగామ, న్యూస్‌టుడే: నందిగామలో ప్రసవ వేదనతో నరకయాతన అనుభవించిన వీధి గోవుకు సకాలంలో వైద్యం అందించి కాపాడిన ఘటన శనివారం రాత్రి చోటుచేసుకుంది. గోవు ప్రసవ వేదనతో ఇబ్బంది పడుతున్న విషయాన్ని అధ్యాపకుడు వాసుదేవరావు గమనించారు. వెంటనే దానిని కేవీఆర్ కళాశాల ప్రాంగణానికి తీసుకెళ్లారు. పశువైద్యుడు గంటా వెంగళరావుతో వైద్యం చేయించారు. రాత్రి మొత్తం ఇబ్బంది పడిన గోవు ఈనింది. గోవు, దూడ క్షేమంగా ఉన్నాయి. భాజపా నియోజకవర్గ కన్వీనర్ తొర్లికొండ సీతారామయ్య తదితరులు వాసుదేవరావు, వెంగళరావును అభినందించారు.

9 గ్రామాల్లో మళ్లీ సర్వే

కంచికచర్ల, న్యూస్‌టుడే : భారీ వర్షాలు, వరదలకు తాము తీవ్రంగా నష్టపోయినప్పటికీ.. నష్ట పరిహారం అందించలేదని గని ఆత్కూరు, కొత్త పేట, చెవిటికల్లు, మున్నలూరు, ఎస్.అమరవరం, వేములపల్లి, పెండ్యాల, చెవిటికల్లు, కునికినపాడు గ్రామాల ప్రజలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేసిన నేపథ్యంలో, ఆయా గ్రామాల్లో మళ్లీ సర్వే నిర్వహించి బాధితులకు నష్ట పరిహారం అందేలా చర్యలు తీసుకోవాలని ఎంపీ కేశినేని శివనాథ్ అధికారులకు సూచించారు. ఈ నేపథ్యంలో ఆయా గ్రామాల్లో రెవెన్యూ సిబ్బంది వరద బాధితులను వివరాలు అడిగి నమోదు చేసుకున్నారు. నివేదికను ఉన్నతాధికారులకు పంపించనున్నట్లు తహసీల్దారు జాహ్నవి తెలిపారు.

జనసేనలో చేరిక

జగ్గయ్యపేట : మాజీ ఎమ్మెల్యే సామినేని ఉదయభాను సమక్షంలో ఆదివారం మాజీ కౌన్సిలర్, ఆర్యవైశ్య సంఘం నాయకులు చారుగుండ్ల లక్ష్మీనారాయణ (కొండ) జనసేనలో చేరారు. ఈసందర్భంగా ఉదయభాను కొండా తదితరులకు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

సురక్షిత నీరందించేందుకు చర్యలు

జగ్గయ్యపేట గ్రామీణం, న్యూస్‌టుడే: బలుసుపాడు గ్రామంలో సరఫరా అవుతున్న నీళ్ల మురికిగా వస్తున్నాయని గ్రామస్థులు పంచాయతీ కార్యదర్శికి ఫిర్యాదు చేశారు. కార్యదర్శి లింగయ్య వెంటనే స్పందించి.. కొత్త పైపులైన్ ద్వారా సురక్షితమైన నీరందించేలా చర్యలు చేపట్టారు. గ్రామంలో డ్రెయినేజీ పూడికతీత పనులు కూడా చేపడుతున్నట్లు చెప్పారు.

ప్రజాసమస్యలపై పోరాడదాం

జగ్గయ్యపేట: మాజీ సీఎం జగన్‌కి అండగా ఉండేందుకు వైకాపా శ్రేణులంతా కలిసికట్టుగా సమస్యలపై పోరాడదామని వైకాపా నియోజకవర్గ సమన్వయకర్త నాగేశ్వరరావు అన్నారు. ఆదివారం తన నివాసంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. వివిధ గ్రామాల నుంచి వచ్చిన నాయకులు, కార్యకర్తలు ఆయనకు పుష్పగుచ్ఛాలిచ్చి అభినందించారు.

మున్సిపల్ కార్మికుడి మృతి

జగ్గయ్యపేట, న్యూస్‌టుడే: మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికుడిగా పని చేస్తున్న ఆరుకట్ల వెంకటరత్నం (40) విధి నిర్వహణలో గుండెపోటుతో మరణించడంపై పలువురు సంతాపం తెలిపారు. బీఎస్‌పీ నాయకులు కొదమల ప్రభుదాసు, బచ్చలకూర పుష్పరాజ్, దొండపాటి శామ్యేలు, కేవీ రత్నం తదితరులు మృతుడి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

రెండు ఇసుక ట్రాక్టర్ల సీజ్

వత్సవాయి, న్యూస్‌టుడే: మునేరు నుంచి ఇసుక అక్రమ రవాణా చేస్తున్న రెండు ట్రాక్టర్లను ఆదివారం స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ ఉమామహేశ్వరరావు తెలిపారు.

ప్రకటన

మా క్షయింటున్నూ ప్రస్తుతం హైదరాబాద్ కాపురస్తులు చిరుమామిళ్ళ పెద్ద వెంకటప్పయ్యగారి కుమారుడు రామచంద్రరావుగారి వలన సంజాయిషీ పొందియావన్మందికి తెలియజేయునది ఏమనగా... మా క్షయింటు వారి సోదరులైన చిరుమామిళ్ళ బసవయ్య వగైరాలపై నందిగామ సీనియర్ సివిల్ జడ్జివారి కోర్టులో ఓ.యస్.నెం.5/2019 దావాను ఈ దిగువ షెడ్యూలు దాఖలా భూములు వగైరాలపై పంపిణీ నిమిత్తము దావా దాఖలు చేసియున్నారనియు పై దావా విచారణ నిమిత్తం పైకోర్టు వారి ఎదుట పెండింగ్‌లో వున్నదనియు పై విషయములను మరుగ పరిచి పైదావాలో 1వ ప్రతివాది అయిన చిరుమామిళ్ళ బసవయ్య గారు ఈ దిగువ షెడ్యూలు దాఖలా భూములను అన్యాక్రాంతమునకు ప్రయత్నం చేయుచున్నట్లు మా క్షయింటుకు తెలియవచ్చినదనియు, సదరు బసవయ్యగారికి దిగువ షెడ్యూలు భూములు అమ్మ హక్కు లేదనియు, కొనుగోలు చేసినా వారికి పూర్తి హక్కులు సంక్రమించదనియు ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయటమయినది.

షెడ్యూలు ఐటమ్ నెం. 1: యన్.టి.ఆర్. జిల్లా కంచికచర్ల మండలం, మున్నలూరు గ్రామ పంచాయతీ ఏరియాలోని ఆర్.యస్.నెం.51/1ఎ1లో య.37 సెంట్లు మెరక బాపతు పల్లం భూమికి **హద్దులు: తూర్పు:** పంటకాలువ, **దక్షిణం:** రేగల్ల నరసయ్యగారు వగైరాల భూమి, **పడమర:** బంకా జానయ్యగారి భూమి, **ఉత్తరం:** ప్రభుత్వ డొంక

ఐటమ్ నెం. 2: యన్.టి.ఆర్. జిల్లా కంచికచర్ల మండలం, మున్నలూరు గ్రామ పంచాయతీ ఏరియాలోని ఆర్.యస్.నెం.51/1ఎ3ఎలో య.1.19 సెంట్లు, ఆర్.యస్.నెం.51/1ఎ3బిలో య.2.02 సెంట్లు వెరసి మొత్తం య.3.21 సెంట్లు మెరక బాపతు పల్లం భూమికి **హద్దులు: తూర్పు:** బండి వీరయ్య వగైరాలు, **దక్షిణం:** సూర్యదేవర నాగేశ్వరరావు వగైరాలు, **పడమర:** పంటకాలువ, **ఉత్తరం:** ప్రభుత్వ డొంక.

ఐటమ్ నెం.3: యన్.టి.ఆర్. జిల్లా కంచికచర్ల మండలం, మున్నలూరు గ్రామ పంచాయతీ ఏరియాలోని ఆర్.యస్.నెం.49/3లో య.0.60సెంట్లు. **తూర్పు:** ఉయ్యూరు హరినాథ్‌బాబు వగైరా, **దక్షిణం:** చావ రంగారావుగారి భూమి, **పడమర:** సూర్యదేవర కోటయ్య వగైరాల భూమి, **ఉత్తరం:** బోడేపూడి వెంకటేశ్వరరావు భూమి.

ఐటమ్ నెం. 4: యన్.టి.ఆర్. జిల్లా కంచికచర్ల మండలం, మున్నలూరు గ్రామ పంచాయతీ ఏరియాలోని ఆర్.యస్.నెం.388/3లో య.1.72 సెంట్లు. **తూర్పు:** సూర్యదేవర శ్రీనివాసరావు గారి భూమి, **దక్షిణం:** షేక్ బాబు వగైరాల భూమి, **పడమర:** షేక్ జాన్ బాషా గారి భూమి, **ఉత్తరం:** కూసు నాసరయ్య గారి భూమి.

ఇట్లు : **యర్రంరెడ్డి బాబురావు,** అడ్వకేట్

నందిగామ – 521 185, సెల్: 94407 61334

పబ్లిక్ నోటీస్

యన్.టి.ఆర్.జిల్లా నందిగామ మండలం, నందిగామ పట్టణ కాపురస్తుడు అచ్చి శేషగిరి, తండ్రి (లేటు) కొండలరావు వారి వలన సంజాయిషీ పొంది ఇచ్చిన పబ్లిక్ నోటీస్.

మా క్షయింట్ ది 06-08-2023వ తేదిన ఈ దిగువ నోటీస్ షెడ్యూలు దాఖలా ఆస్తిని, నందిగామ పట్టణ వాస్తవ్యులు శ్రీమతి అంబడిపూడి జానకి దేవి, భర్త లేటు అంబడిపూడి రాధాకృష్ణమూర్తి వారి వద్ద బిల్ మక్కాగా రూ. 85,00,000-00లకు కొనుగోలు చేసి అదే రోజున రూ.80,00,000-00లు అంబడిపూడి జానకిదేవిగారికి ఇచ్చి అగ్రిమెంట్ అఫ్ సేల్ వ్రాయించుకున్నారనియు, శేషించిన క్రయధనము రూ.5,00,000-00లు ది.06-09-2023లోపు చెల్లించే ఏర్పాటు. శ్రీమతి అంబడిపూడి జానకిదేవి గారు శేషించిన క్రయధనము తీసుకోకుండా, కాలయాపన చేయుచు మా క్షయింటు ఎన్ని మార్లు శేషించిన క్రయధనము తీసుకుని నోటీస్ షెడ్యూలు దాఖలా ఆస్తిని రిజిస్ట్రేషన్ చేయమని అడిగిననూ శ్రీమతి అంబడిపూడి జానకిదేవిగారు సరైలయిన సమాధానము చెప్పకుండా నోటీస్ షెడ్యూలు దాఖలా ఆస్తికి సంబంధించి ఒరిజినల్ దస్తావేజులు లేవని అబద్ధపు సంగతులు చెప్పుచూ కాలయాపన చేయుచు, సదరు ఆస్తిని ఇతరులకు అమ్ముజపుతున్నారని మా క్షయింటుకు తెలియవచ్చినదనియు కనుక యావన్మందికి తెలియజేయునది ఏమనగా ఈ దిగువ నోటీస్ షెడ్యూలు దాఖలా ఆస్తి మీద ఎటువంటి క్రయ విక్రయాలు జరిగిన యెడల అవి మా క్షయింటుకు బైండ్ చేయవని, అటువంటి క్రయ విక్రయాలు చెల్లనేరవని ఇందుమూలముగా తెలియజేయడమైనది. మరియు మా క్షయింటు తీసుకునే సివిల్ క్రిమినల్ చర్యలకు మీరే భాద్యులగుదురని ఈ పబ్లిక్ నోటీస్ ద్వారా తెలియజేయటమైనది.

NOTICE SCHEDULE

An Extent of 344 Square yards of site consisting of ground. First and Second Floors RCC Building in R.S. No 522/4 Situated in Nandigama Nagar Panchayat, Nandigama Madal, Nandigama Sub Registry, NTR District, being **Bounded by: East :** Property of Mittapalli Venkata Seetha Ramarao, **South:** Property of Velpula Gnana Prasanna Rao, **West :** Road, **North:** Road

NOTE: మా క్షయింట్ నోటీస్ షెడ్యూలు దాఖలా ఆస్తి గురించి శ్రీమతి అంబడిపూడి జానకిదేవిగారికి ది: 26-9-2024న లీగల్ నోటీస్ ఇవ్వటం జరిగినది.

ఇట్లు

SHAIK SYDA B.Com., LLB

ADVOCATE

Court Road, Nandigama -521 185.

Ph: 98493 83906

న

విజయవాడ పశ్చిమ

ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక నేడు

కమిషనర్ ధ్యానచంద్ర

భవానీపురం, న్యూస్‌టుడే: నగరపాలక సంస్థ పరిధిలోని సమస్యలను తెలిపేందుకు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో సోమవారం దరఖాస్తు చేసుకోవాలని కమిషనర్ ధ్యానచంద్ర ఓ ప్రకటనలో తెలిపారు. నగరపాలక సంస్థ పరిధిలోని మూడు జోనల్ కార్యాలయాలు, విజయవాడ నగరపాలక సంస్థ కార్యాలయంలో ప్రజలు సోమవారం ఉదయం పది గంటల నుంచి తమ ఫిర్యాదులను అందించవచ్చని తెలిపారు.

మర్యాదపూర్వక కలయిక

విద్యాధరపురం, న్యూస్‌టుడే: పశ్చిమ ఏసీపీ దుర్గారావును కార్యాలయంలో తెదేపా నాయకులు మాజీ కార్పొరేటరు యేదుపాటి రామయ్య మర్యాదపూర్వకంగా ఆదివారం కలిశారు. శాలువా కప్పి అభినందనలు తెలియజేశారు. దసరా ఉత్సవాలు విజయవంతం చేసేందుకు సహకరించాలని ఏసీపీ దుర్గారావుని కోరారు.

పశ్చిమ ఏసీపీ దుర్గారావును సత్కరిస్తున్న మాజీ కార్పొరేటరు రామయ్య

సంగమేశ్వర ఆలయం నిర్మించాలని వినతి

ముఖ్యమంత్రి చంద్రబాబుకు వినతి పత్రం అందజేస్తున్న పద్మశేఖర్

విద్యాధరపురం, న్యూస్‌టుడే: కృష్ణ, గోదావరి నదులను కలిపే ప్రాంతంలో సంగమేశ్వర ఆలయం నిర్మాణం చేయాలని సీనియర్ తెదేపా నాయకులు పద్మశేఖర్ ముఖ్యమంత్రి చంద్రబాబుకు జిల్లా కార్యాలయం వద్ద శనివారం రాత్రి వినతి పత్రాన్ని అందజేశారు. ఇతర ప్రాంతాల్లో నదులు అనుసంధానం చేసిన ప్రాంతాల్లో సంగమేశ్వర ఆలయాలు ఉన్నాయని ఇక్కడ కూడా ఏర్పాటు చేస్తే ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రం అభివృద్ధి చెందుతుందని ఆయన వినతి పత్రంలో పేర్కొన్నారు. కుమ్మరి పాలెం సెంటరులోని టీటీడీ స్థలాన్ని దుర్గగుడికి అప్పగిస్తే భక్తులకు కాటేజీలు నిర్మాణం చేసేందుకు పరిశీలించాలని కోరారు.

కీర్తిలాల్స్ డైరెక్టర్ సూరజ్‌కు అవార్డు

అతిథుల నుంచి అవార్డు అందుకుంటున్న శాంతకుమార్

విజయవాడ సిటీ, న్యూస్‌టుడే : నాణ్యమైన వజ్రాభరణాలను అందిస్తూ వినియోగదారుల ఆదరణ, నమ్మకాన్ని పొందడంతో పాటు నూతన డిజైన్లు, నవ్య ఆవిష్కరణలు చేస్తున్న కీర్తిలాల్స్ జ్యువెలరీ డైరెక్టర్ సూరజ్ శాంతకుమార్‌కు ఆల్ ఇండియా జెమ్ అండ్ జ్యువెలరీ డొమెస్టిక్ కౌన్సిల్ ఇచ్చే 'ఐకాన్ ఆఫ్ ది జ్యువెలరీ ఇండస్ట్రీ-2024' పురస్కారం లభించింది. ముంబాయిలోని జియో కన్వెన్షన్ ట్రేడ్ సెంటర్‌లో నిర్వహించిన ఇండియా జెమ్ అండ్ జ్యువెలరీ షో(జీజేఎస్) వేడుకలో పురస్కారాన్ని అతిథులు నుంచి ఆయన అందుకున్నారు. డైమండ్, ఆభరణాల రంగానికి చేసిన సేవలకుగాను పురస్కారం లభించిందని సూరజ్ శాంతకుమార్ తెలిపారు.

సేవా కార్యక్రమాలే క్లబ్ పనితీరుకు నిదర్శనం

రామకృష్ణకు జ్ఞాపిక అందజేస్తున్న ఇంటర్నేషనల్ వాకర్స్ ప్రెసిడెంట్ మురళీకృష్ణ

విద్యాధరపురం, న్యూస్‌టుడే: సేవా కార్యక్రమాలే క్లబ్ పనితీరుకు నిదర్శనం అని ఇంటర్నేషనల్ వాకర్స్ ప్రెసిడెంట్ మురళీ కృష్ణ అన్నారు. కొత్తపేటలోని పొట్టి శ్రీరాములు ఇంజనీరింగ్ కళాశాలలో ఆదివారం నిర్వహించిన ఇంటర్నేషనల్ వాకర్స్ 159వ కౌన్సెల్ సమావేశంలో మురళీకృష్ణ మాట్లాడుతూ.. కోవిడ్, వరదలు సంభవించినప్పుడు క్లబ్ సభ్యులు తమ వంతుగా స్పందించడం అభినందనీయమన్నారు. అత్యుత్తమ సేవలు అందించిన క్లబ్ నిర్వాహకులను సత్కరించారు. జిల్లా వాకర్స్ క్లబ్ నిర్వాహకులు కొండాయి గుంట రాము, వసంతకుమార్,మురళీకృష్ణ, రావి కృష్ణారావు, హనుమంతరావు, అమర్‌నాథ్ పాల్గొన్నారు.

మా గోడు వినండి
వరద సాయం అందించండి

న్యూస్‌టుడే, విద్యాధరపురం

వరద వచ్చి నాలుగు వారాలు గడుస్తున్నా కొన్ని కుటుంబాలకు సాయం అందలేదు. ఇంట్లో ఉన్న నిత్యావసర వస్తువులు ఒక్కటీ కాపాడుకోలేక వరద సమయంలో బిక్కు బిక్కు మంటూ గడిపామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చాలా ప్రాంతాల్లో వరద సాయం అందుతున్నా మరికొన్ని ప్రాంతాల్లో చివరి వరకు అందాల్సి ఉంది. ముఖ్యమంత్రి చంద్రబాబు చెప్పినట్లు ప్రభుత్వ సాయం చివరి దాకా అందేలా చూస్తే మేలని కోరుతున్నారు.

కోటేశ్వరరావు ఫొటో వద్ద కుటుంబ సభ్యులు

మమ్మల్ని గుర్తించండి ..

రావిచెట్టు సెంటరు వద్ద ఉన్న ఆళ్ల సింహాద్రివీధిలో ఇస్త్రీ బండి పెట్టుకొని జీవనం చేసుకుంటున్న తాడెపు కోటేశ్వరరావు(64) ఇటీవల వచ్చిన వరదలకు మురుగు నీరు ఇంట్లోకి చేరి తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతూ 19న మృతి చెందాడని కుటుంబ సభ్యులు తెలిపారు. తాత మృతి చెందిన విషయం తెలుసుకొని వినికిడి లోపం ఉన్న మనవరాలు, మనవడు కన్నీటి పర్యంతం అవుతున్నారు. వారిని ఓదార్చలేక కోటేశ్వరరావు కుటుంబ సభ్యులు పడుతున్న వేదన వర్ణనాతీతం. తమను వరద బాధితులుగా గుర్తించి సాయం అందించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

వస్తువులన్నీ పాడైపోయాయి: లక్ష్మి

కృష్ణానదికి సమీపంలో ఉన్న తమకు వరద గతంలో ఎప్పుడు ఇంత తీవ్రంగా రాలేదు. ఇంట్లోకి మురుగు నీరు రావడం గ్రైండరు, గ్యాస్ స్టౌవ్, బీరువాలు, ద్విచక్ర వాహనం వరద నీటిలో మునిగిపోయాయి. వరద తగ్గిన తరువాత వాటిని బాగు చేయించడానికి రూ.30వేలు అప్పు చేశాం. ఇప్పటికీ వరదతో తడిసిపోయిన మంచం, సోఫాలు, ద్విచక్ర వాహనం పాడైపోయి కంటికి కనపడుతున్నాయి. టిఫిన్ అమ్ముకుని జీవనం సాగిస్తున్న తమలాంటి వారిని ప్రభుత్వం ఆదుకోవాలి.

సామగ్రి బాగు చేయించుకోలేక పోయాం: తిరపతమ్మ

కూలర్, ఫ్రిజ్ పనిచేయక అవస్థలు పడుతున్న ఒంటరి వృద్ధురాలు తిరపతమ్మ

ఒంటరిగా ఒక గదిలో ఉంటున్నా. పెద్ద వయసు కావడంతో వరద నీరు వచ్చినప్పుడు ఫ్రిజ్, కూలర్, కుర్చీలను కాపాడుకోలేక పోయాను. నాలుగు వారాలు గడుస్తున్నా వాటిని బాగు చేయించుకునేంత డబ్బు లేక అలాగే ఉండిపోయా. కుమార్తె పక్క వీధిలో ఉండడంతో ఆమె అన్నం పెడుతోంది. తమ లాంటి వారిని ఎందుకు పరిగణనలోకి అధికారులు గుర్తించలేక పోతున్నారు. అదేమిటని అడిగితే బుడమేరు వరద బాధితులకు మాత్రమే చేస్తారని చెబుతున్నారు. కృష్ణలంక వైపు వరద బాధితులను పరిగణనలోకి తీసుకున్నప్పుడు ఇటువైపు ఎందుకు గుర్తించలేదో ప్రజాప్రతినిధులు అడగాలి.

ప్రమాదకరంగా కల్వర్టు

భవానీపురం, న్యూస్‌టుడే: నిత్యం వందలాది వాహనాలు వెళ్లే మార్గంలోని కల్వర్టు ప్రమాదకరంగా మారింది. చనుమోలు వెంకట్రావు పైవంతెన సమీపంలోని కల్వర్టుపై చప్టాలను తొలగించారు. దీంతో ఆ మార్గంలో వెళ్లే వాహనచోదకులు చప్టాలు లేవనే విషయాన్ని గుర్తించక అందులో పడిపోయే ప్రమాదం ఉంది. ముఖ్యంగా రాత్రి సమయంలో ప్రమాదాలు జరిగేందుకు అస్కారం ఉంది. సంబంధిత అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

చేయి చేయి కలుపుదాం.. అండగా నిలుద్దాం

కిట్లను పంపిణీ చేస్తున్న బ్యాంక్ మేనేజర్ పి.వి.బి. రావు గుప్తా, వ్యాపారుల సంఘం నాయకులు మురళీకృష్ణ, కృష్ణారావు

విద్యార్థులకు రాత పుస్తకాలు అందజేస్తున్న రవీంద్రనాథ్‌రెడ్డి, డి.వి.నారాయణ, వినయ్‌కుమార్

విద్యాధరపురం, న్యూస్‌టుడే: వరద బాధితులకు అండగా నిలవడం సామాజిక బాధ్యతగా భావించాలని కరూర్ వైశ్యా బ్యాంక్ వన్‌టౌన్ శాఖ మేనేజర్ పి.బి.వి. రావు గుప్తా అన్నారు. పాత బస్టీ పూజారి వారి వీధిలో ఆదివారం టోకు పూజా ద్రవ్యాల వ్యాపారుల సంఘం నాయకులు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వరద బాధిత కుటుంబాలకు నిత్యావసర వస్తువులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్ష కార్యదర్శులు మురళీ కృష్ణ, కృష్ణారావు మాట్లాడుతూ పేద వర్గాలకు అండగా నిలిచేందుకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించామన్నారు. సంఘం నాయకులు బాల సుబ్రహ్మణ్యం, కిషోర్, దుర్గా, సత్యనారాయణ, ఆనంద్ ఉన్నారు.

పాతబస్తీలో..

న్యూ జనరేషన్ యూనిటీ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో కృష్ణా జిల్లా ఫార్మా డీలర్స్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు రవీంద్ర రెడ్డి, నారాయణ వరదల కారణంగా ఇబ్బందులు పడుతున్న 300 మంది విద్యార్థులకు ఆదివారం నోట్ పుస్తకాలు, పెన్నులు, తదితర వస్తువులు పంపిణీ చేశారు.

జక్కంపూడి కాలనీలో రహదారి మీదకు చేరుతున్న మురుగునీరు

అధ్వానంగా కాలనీలోని సామాజిక స్థలం

రహదారి చింతలు ఎప్పటికి తీరేనో..?

బుడమేరు వరద జక్కంపూడి కాలనీపై తీవ్ర ప్రభావాన్ని చూపింది. వరదతో కాలనీలోని డ్రైనేజీ వ్యవస్థ, రహదారులు దెబ్బతిన్నాయి. దీంతో మురుగునీరు రహదారి మీదకు వచ్చి కాలనీ వాసులు ఇబ్బందులు పడుతున్నారు. గతుకుల మయంగా మారిన రహదారులపై రాకపోకలకు ప్రయాణికులు ఇబ్బంది పడుతున్నారు. అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, భవానీపురం

దెబ్బతిన్న రహదారి

వరద బాధితులకు చీరల పంపిణీ

భవానీపురం, న్యూస్‌టుడే: లయన్స్ క్లబ్ ఆఫ్ విజయవాడ మహానగర్ ఆధ్వర్యంలో భవానీపురం కరకట్ట ప్రాంతంలోని వరద బాధితులకు చీరలను ఆదివారం పంపిణీ చేశారు. లయన్స్ మాజీ గవర్నర్ వక్కలగడ్డ భాస్కరరావు అతిథిగా హాజరై చీరలను అందజేశారు. క్లబ్ అధ్యక్షుడు ఉమామహేశ్వరరావు, సభ్యులు సీహెచ్. వెంకటేశ్వరరావు, బెనర్జీ, జోజప్ప, తదితరులు పాల్గొన్నారు.

పారిశుద్ధ్య కార్మికుల సేవలు మరువలేనివి

కిట్‌ను అందిస్తున్న నాగుల్‌మీరా, నాయకులు

భవానీపురం, న్యూస్‌టుడే: వరద సమయంలో పారిశుద్ధ్య కార్మికులు అందించిన సేవలు మరువలేనివని తెదేపా రాష్ట్ర నాయకులు నాగుల్‌మీరా పేర్కొన్నారు. పశ్చిమ నియోజకవర్గంలోని పలు డివిజన్లకు చెందిన పారిశుద్ధ్య కార్మికులకు ఆదివారం దుప్పటి, చెప్పులు, టవల్, తదితర సామగ్రి ఉన్న కిట్‌ను స్థానిక తెదేపా కార్యాలయంలో అందజేశారు. నాగుల్‌మీరా మాట్లాడుతూ.. విపత్తు సమయంలో కార్మికులు బాధ్యతగా వ్యవహరించి ప్రజలకు సాయం అందించారని వెల్లడించారు. భాజపా ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు అడ్డూరి శ్రీరాం మాట్లాడుతూ.. వరద బాధితులను ఆదుకునేందుకు పశ్చిమ శాసనసభ్యుడు సుజనాచౌదరి, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు స్పందించారని వెల్లడించారు. నాయకులు సోమినాయుడు, నరేంద్ర, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి

ఘటనా స్థలంలో యువకుడి మృతదేహం

విద్యాధరపురం, న్యూస్‌టుడే: విజయవాడ రూరల్ మండలం అంబాపురంలోని జన్మభూమి రోడ్డులో గుర్తు తెలియని యువకుడి మృతదేహాన్ని రెండవ టౌన్ పోలీసులు ఆదివారం గుర్తించారు. గుర్తుతెలియని వాహనం ఢీకొట్టడంతో మృతి చెంది ఉంటాడని పోలీసులు భావిస్తున్నారు. విజయవాడ రూరల్ మండలం వీఆర్వో అరుణాదేవి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు. వయసు 35 ఏళ్లు ఉండొచ్చని, అతడి వంటిపైన నీలంరంగు ప్యాంటు, గళ్లు ఉన్న పొడుగు చేతుల చొక్కా ఉన్నాయని పోలీసులు తెలిపారు.

జూదరుల అరెస్టు

విద్యాధరపురం, న్యూస్‌టుడే: కొత్తపేట పోతిన శ్రీనివాసరావు వీధిలో జూదం ఆడుతున్న 15 మందిని రెండవ టౌన్ పోలీసులు ఆదివారం అరెస్టు చేశారు. వారి నుంచి రూ.51వేలు నగదును స్వాధీనం చేసుకున్నారు. ఎస్సై రాజా నరేంద్ర కేసు దర్యాప్తు చేస్తున్నారు.

జ్వరాల విజృంభణ.. కావాలి కార్యాచరణ

కేదారేశ్వరపేట, న్యూస్‌టుడే: స్థానిక 34వ డివిజన్‌లో జ్వర పీడితుల సంఖ్య రోజురోజుకూ పెరుగుతోంది. డివిజన్‌లో ఎక్కడపడితే అక్కడ చెత్త ఉండడం, కాలువల్లో పూడికలు తొలగించకపోవడంతో స్థానికులు వ్యాధుల బారిన పడుతున్నారు. సమీపంలోనే పండ్ల మార్కెట్ కూడా ఉండడంతో రోజుల తరబడి చెత్తను తొలగించకపోవడంతో దోమలు విజృంభిస్తున్నాయి. గడిచిన నెల రోజుల వ్యవధిలో ఎక్కువ సంఖ్యలో ప్రజలు డెంగీ, మలేరియా, టైఫాయిడ్ బారిన పడి ఆస్పత్రుల పాలయ్యారు.

అధికారుల నిర్లక్ష్యం..

ఆరోగ్య శాఖ సిబ్బంది కూడా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుండడంతో రోగుల సంఖ్య విపరీతంగా పెరుగుతోంది. స్థానిక ఖుద్దూస్‌నగర్‌లోని ఆరోగ్య కేంద్రంలో నాణ్యమైన మందులు లభించడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఈ సీజన్‌లో ఇంటింటికీ వచ్చి జ్వరపీడితుల రక్త నమూనాలు సేకరించాల్సి ఉన్నా ఇప్పటికీ అలాంటి పనులు చేపట్టలేదని స్థానికులు చెపుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి వెంటనే చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

ఇంట్లో ఒకరి తరువాత ఒకరు

ఇంట్లో ఒకరి తరువాత ఒకరు 10 రోజుల వ్యవధిలోనే డెంగీ, వైరల్ జ్వరాల బారినపడ్డాం. స్థానిక ఆరోగ్యశాఖ సిబ్బంది ఎవరూ పట్టించుకోకపోవడంతో బయట ప్రైవేటు ఆస్పత్రిలో చికిత్స చేయించుకున్నాం. వేల రూపాయిలు ఖర్చయ్యాయి. డివిజన్‌లో కాలువల్లో చెత్త తీయడం లేదు. దోమలు నివారణకు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు.

– ఎ.శ్రీనివాసు, కేదారేశ్వరపేట

ఆంక్షలు లేకుండా నిరుద్యోగ భృతి ఇవ్వాలి

విజయవాడ (గాంధీనగర్), న్యూస్‌టుడే: రాష్ట్రంలో నిరుద్యోగ యువతకు ఎటువంటి ఆంక్షలు లేకుండా రూ.3 వేల భృతి ఇవ్వాలని ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు పరుచూరి రాజేంద్రబాబు డిమాండ్ చేశారు. సమాఖ్య నగర సమితి ఆధ్వర్యంలో ఆదివారం హనుమాన్‌పేటలో నిర్వహించిన నిరసనలో ఆయన మాట్లాడారు. వంద రోజులు గడుస్తున్నా కూటమి ప్రభుత్వం నిరుద్యోగ భృతిపై విధివిధానాలు ప్రకటించలేదని, నిరుద్యోగులు ఆందోళన చెందుతున్నారన్నారు. ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న రెండు లక్షలపైగా ఉన్న పోస్టులకు వెంటనే నోటిఫికేషన్ జారీ చేయాలని కోరారు. సమాఖ్య నాయకులు షేక్ సుభానీ, లంకే సాయి, కంచర్ల భరత్, లంకా గోవిందరాజులు, మోహనప్రసాద్, హనుమంతరావు, రవికుమార్, మురళి, దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

Karur Vysya Bank Smart way to bank

ది కరూర్ వైశ్యా బ్యాంక్ లిమిటెడ్

హెచ్ నెం.11-16-36, శింగరాజువారి వీధి, శవాని ట్రాన్స్‌పోర్ట్ దగ్గర, విజయవాడ, ఆంధ్రప్రదేశ్. మొబైల్ నెం.9959988585

స్థిరాస్తుల విక్రయమునకు అమ్మకపు నోటీసు

సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002.
8(6) అనుబంధంతో చదువబడే స్థిరాస్తుల ఇ-వేలం అమ్మకం ప్రకటన

ఇందుమూలముగా యావన్మందికి మరియు ముఖ్యముగా ఋణగ్రహీత (01): మెస్సర్స్ శ్రీ విజయ దుర్గా ఫార్మాస్యూటికల్స్, ప్రాతినిధ్యం వహిస్తున్న పార్ట్‌నర్స్, ఇంటి నెం.9-65/12/బి, ఫస్ట్ ఫ్లోర్, సైకం వారి స్ట్రీట్, కొత్తపేట, విజయవాడ, ఆంధ్రప్రదేశ్-520001. పార్ట్‌నర్ కమ్ టైటిల్ హోల్డర్ (02): శ్రీమతి మద్ది రాధిక, భర్త: మద్ది శ్రీనివాస కోటేశ్వరరావు, ఇంటి నెం.9-65/12/బి, ఫస్ట్ ఫ్లోర్, సైకం వారి స్ట్రీట్, కొత్తపేట, విజయవాడ, ఆంధ్రప్రదేశ్-520001. పార్ట్‌నర్ (03): శ్రీమతి మద్ది లక్ష్మీ మధుమిత, తండ్రి: శ్రీ మద్ది శ్రీనివాస కోటేశ్వరరావు, ఇంటి నెం.9-65/12/బి, ఫస్ట్ ఫ్లోర్, సైకం వారి స్ట్రీట్, కొత్తపేట, విజయవాడ, ఆంధ్రప్రదేశ్-520001. హామీదారు (04): శ్రీ మద్ది శ్రీనివాస కోటేశ్వరరావు, తండ్రి: మద్ది వెంకట సత్యనారాయణ, ఇంటి నెం.9-65/12/బి, ఫస్ట్ ఫ్లోర్, సైకం వారి స్ట్రీట్, కొత్తపేట, విజయవాడ, ఆంధ్రప్రదేశ్-520001 తెలియజేయునది ఏమనగా ఋణగ్రహీత మరియు హామీదారు బకాయి పడిన మొత్తం రూ.2,56,28,145.83 పైసలు (అక్షరాల రెండు కోట్ల యాభై ఆరు లక్షల ఇరవై ఎనిమిది వేల నూట నలభై ఐదు రూపాయల ఎనభై మూడు పైసలు మాత్రమే) మరియు జమకూడు వడ్డీ + ఖర్చులు పసూలు నిమిత్తం సెక్యూర్డ్ క్రెడిటార్ ది కరూర్ వైశ్యా బ్యాంక్ లిమిటెడ్ కు తనఖా చెయ్యబడి అధీకృత అధికారి, ది కరూర్ వైశ్యా బ్యాంక్ లిమిటెడ్ వారిచే లాంఛనాత్మకంగా స్వాధీనం చేసుకోబడిన దిగువ తెలిపిన స్థిరాస్తులను "అక్కడ ఏమి ఉన్నదో అది, అక్కడ ఏమి ఉన్నదో అలాగే మరియు అక్కడ ఏమి వున్నా అదే" అనే పద్ధతి మీద తేది.06.11.2024 న ఇ-వేలం ద్వారా విక్రయించుటకు నిర్ణయించడమైనది.

ప.నెం	ఋణ స్వభావం	ఖాతా నెం.	బకాయి మొత్తం (రూ.లలో)	తదుపరి వడ్డీ వర్తించు
1)	సెక్యూర్డ్ ఓవర్ డ్రాఫ్ట్	1414298000000151	తేది.31.08.2024 నాటికి రూ.2,21,98,398.00 పైసలు	01.09.2024
2)	GECL	1414808000000075	తేది.05.09.2024 నాటికి రూ.10,97,952.07 పైసలు	06.09.2024
3)	GECL	1414808000000409	తేది.05.09.2024 నాటికి రూ.23,31,795.76 పైసలు	06.09.2024
		మొత్తం బకాయి	రూ.2,56,28,145.83 పైసలు	

షెడ్యూల్ ఆస్తి వివరములు

షెడ్యూల్-ఎ: (తనఖా పెట్టిన ఆస్తుల వివరాలు శ్రీమతి మద్ది రాధిక గారి పేరున ఉన్న ఆస్తి)

రిజర్వు ధర: రూ.2,10,00,000/-, ధరావత్తు: రూ.21,00,000/-, బిడ్ పెంపుదల: రూ.1,00,000/-

ఆంధ్రప్రదేశ్, విజయవాడ, వన్-టౌన్, కొత్తపేట, సైకం వారి స్ట్రీట్, విజయవాడ మున్సిపాలిటీ పరిధిలో, ఇంటి నెం.9-65-12బి, అసెస్‌మెంట్ నెం.1073022558, పాత అసెస్‌మెంట్ నెం.51878, బ్లాక్ నెం.5, ప్రస్తుత వార్డు నెం.38, సీక్వెన్సీ వార్డు నెం.9, పాత మునిసిపల్ వార్డు నెం.8, రెవెన్యూ వార్డు నెం.4, ఎన్.టి.ఎస్.నెం.241లో ఉన్న 126.80 చ.గ.ల (125.10 చ.గ.+1.7 చ.గ.) భూమి మరియు భవనము. 125.10 చ.గ.నవ హద్దులు: తూర్పు: మల్లంపాటి కొండలరావు గారి ఆస్తి కొంతమేర, సెకండ్ ఐటమ్ కొంతమేర, దక్షిణం: కావేటి సాంబశివరావు గారి ఆస్తి, పడమర: సైకంవారి స్ట్రీట్‌గా పిలువబడు మునిసిపల్ రోడ్డు, ఉత్తరం: హరి సాయిబాబు గారి ఆస్తి. 1.7 చ.గ.నకు హద్దులు: తూర్పు: మల్లంపాటి కొండలరావు గారి ఆస్తి, దక్షిణం: కావేటి సాంబశివరావు గారి ఆస్తి, పడమర: 1వ ఐటమ్, ఉత్తరం: కొండలరావు గారి ఆస్తి.

షెడ్యూల్-బి: (తనఖా పెట్టిన ఆస్తుల వివరాలు శ్రీమతి మద్ది రాధిక గారి పేరున ఉన్న ఆస్తి)

రిజర్వు ధర: రూ.20,78,000/-, ధరావత్తు: రూ.2,07,800/-, బిడ్ పెంపుదల: రూ.25,000/-

పుయ్యూరు ఎస్ఆర్ఓ, పుయ్యూరు గ్రామ పంచాయితీ పరిధిలో, సమీప ఇంటి నెం.7-497, సుధీర్ టింబర్ డిపో సమీపాన, గరికపర్రు రోడ్డు, శ్రీదుర్గా ఎస్టేట్స్, ప్లాట్ నెం.11, ఆర్.ఎస్.నెం.648, 993 మరియు 649లో ఉన్న 148.44 చ.గ.లలోని రెసిడెన్షియల్ భూమికు హద్దులు: తూర్పు: ప్లాట్ నెం.11 (భాగం), దక్షిణం: కాసరనేని వెంకటేశ్వరరావు గారి ఆస్తి, పడమర: ప్లాట్ నెం.10, ఉత్తరం: 40అ. రోడ్డు.

విక్రయం యొక్క సవిపరమైన నియమ నిబంధనలు కొరకు బ్యాంక్ వారి / సెక్యూర్డ్ క్రెడిటార్ యొక్క వెబ్‌సైట్ : www.kvb.co.in/Property Under Auction మరియు సర్వీస్ ప్రొవైడర్ M/s 4Closure(bankauctions.in), హైదరాబాద్ వెబ్ పోర్టల్ https://www.bankauctions.in నందు చూడగలరు.

నర్వేసి చట్టం 2002 యొక్క రూల్ 8(6) అనుబంధం క్రింద చట్టబద్ధ 30 రోజుల అమ్మకం ప్రకటన

ఋణగ్రహీతకు / హామీదారులకు ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా వేలము తేదీకి ముందుగా పైన పేర్కొనబడిన మొత్తమును ఇప్పటి వరకు వడ్డీ మరియు అనుబంధ వ్యయములతో కలిపి చెల్లించువలసినదిగా ఈ నోటీసును ప్రకటించినారు. లేని పక్షములో ఆస్తి వేలము వేయబడును / అమ్మబడును మరియు మిగులు బకాయిలు ఏవేని ఉన్నచో అవి వడ్డీ మరియు ఇతర ఖర్చులతో కలిపి తిరిగి రాబట్టుకొనబడును.

తేది : 27.09.2024
ప్రదేశం : విజయవాడ

సం/- అధీకృత అధికారి
ది కరూర్‌వైశ్యా బ్యాంక్ లిమిటెడ్ లి.,

శ్రద్ధాంజలి



జననం: 23.10.1952

మరణం: 20.09.2024

కీ॥శే॥ శ్రీ అడుసుమిల్లి జయప్రకాష్ గారు

Ex. MLA, విజయవాడ తూర్పు నియోజకవర్గం

మంచితనం, మానవత్వం మూర్తీభవించిన మహోన్నత వ్యక్తి శ్రీ అడుసుమిల్లి జయప్రకాష్ గారి అకాల మరణం మా అందరికి తీరనిలోటు. మీ మధుర స్మృతులు, జ్ఞాపకాలు ఎప్పటికి మరచిపోలేము. మీ పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని ఆ భగవంతుని మనసారా కోరుకుంటూ.. బాధాతప్త హృదయాలతో..

వియ్యంకుడు - వియ్యపురాలు
వట్టికూటి పూర్ణచంద్రరావు - పద్మశ్రీ

వియ్యంకుని కుమారుడు - కోడలు
జయచంద్ర - అలేఖ్య

మనుమడు: శ్రీ సైతిక్‌జై, మనుమరాలు: శ్లోక

భార్య: అడుసుమిల్లి పద్మ

కుమారుడు-కోడలు: శ్రీ తిరుమలేష్(తమ్ము) - స్ఫూర్తి

కుమార్తె: సాయినందన

విజయవాడ మధ్య

మహిళలను ఆర్థికంగా బలోపేతం చేస్తాం

విజయవాడ (గాంధీనగర్), న్యూస్‌టుడే: ముఖ్యమంత్రి చంద్రబాబు ఆశయాలకనుగుణంగా మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయడమే లక్ష్యమని ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు అన్నారు. ఆదివారం స్థానిక 36వ డివిజన్ అనుగ్రహ దుర్గాదేవి ఆలయం వద్ద విజయవాడ నగరపాలక సంస్థ, మెప్మా ఆధ్వర్యంలో మహిళా పొదుపు సంఘాలచే తయారు చేసిన ఉత్పత్తులు, ప్రదర్శనను ప్రారంభించిన అనంతరం ఎమ్మెల్యే మాట్లాడారు. మెప్మా భారతదేశంలోని మహిళల జీవితాలను మార్చడంలో ముఖ్యపాత్ర పోషిస్తోందని అన్నారు. ఈ ప్రదర్శనలో మహిళలు తయారు చేసిన పచ్చడులు, కారప్పొడులు, వస్త్రాలు, ఇతర వస్తువులు ఏర్పాటు చేశారు. పార్టీ డివిజన్ అధ్యక్షుడు చలమలశెట్టి శ్రీనివాసరావు, ఇమ్మిడి రాము, బాబి, ఆర్ముఖం, నాగులపల్లి భాస్కర్, ప్రభుజీ, కె.శ్రీనివాసరావు, బోను సుందరయ్య, నాబాని దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

వస్త్రాలు పరిశీలిస్తున్న ఎమ్మెల్యే ఉమా

ఆంక్షలు లేకుండా నిరుద్యోగ భృతి ఇవ్వాలి

విజయవాడ (గాంధీనగర్), న్యూస్‌టుడే: రాష్ట్రంలో నిరుద్యోగ యువతకు ఎటువంటి ఆంక్షలు లేకుండా రూ.3 వేల భృతి ఇవ్వాలని ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు పరుచూరి రాజేంద్రబాబు డిమాండ్ చేశారు. సమాఖ్య నగర సమితి ఆధ్వర్యంలో ఆదివారం హనుమాన్‌పేటలో నిర్వహించిన నిరసనలో ఆయన మాట్లాడారు. వంద రోజులు గడుస్తున్నా కూటమి ప్రభుత్వం నిరుద్యోగ భృతిపై విధివిధానాలు ప్రకటించలేదని, నిరుద్యోగులు ఆందోళన చెందుతున్నారన్నారు. ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న రెండు లక్షలపైగా ఉన్న పోస్టులకు వెంటనే నోటిఫికేషన్ జారీ చేయాలని కోరారు. సమాఖ్య నాయకులు షేక్ సుభానీ, లంకే సాయి, కంచర్ల భరత్, లంకా గోవిందరాజులు, మోహనప్రసాద్, హనుమంతరావు, రవికుమార్, మురళి, దుర్గా ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

నిరసనలో సమాఖ్య నాయకులు

విద్యార్థులకు ప్రోత్సాహకాలు

గవర్నర్‌పేట: మానవతా స్వచ్ఛంద సేవాసంస్థ సర్వసభ్య సమావేశంలో గవర్నర్‌పేటలోని వృద్ధుల సంక్షేమ సంఘం భవనంలో జరిగింది. పది పరీక్షల్లో ఉత్తమ మార్కులు సాధించిన ఎంకే బేగ్, కేర్ అండ్ షేర్, బి.వి.సుబ్బారెడ్డి స్కూల్ విద్యార్థులకు నగదు పురస్కారాలు, ప్రశంసాపత్రాలు బహూకరించారు. అనంతరం వరద ముంపు ప్రాంతాల్లో నష్టపోయిన వారికి దుస్తులు, బియ్యం పంపిణీ చేశారు. మానవతా సంస్థ ఛైర్మన్ పొట్లూరి వీరశేషగిరిరావు, అధ్యక్షుడు దావులూరి సాంబశివరావు, కార్యదర్శి పి.రాము, ప్రతినిధులు వేమూరు బాబూరావు, మోతుకూరి వెంకటేశ్వరరావు, నాదెళ్ల సుమతి తదితరులు పాల్గొన్నారు.

ప్రశంసాపత్రాలు అందుకున్న విద్యార్థులతో మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ ప్రతినిధులు

బాలాజీ సేవలు అభినందనీయం

గాంధీనగర్, న్యూస్‌టుడే: రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ విభాగంలో బాలాజీ 42 ఏళ్లు నిబద్ధతతో సేవలు అందించారని ఏపీఎన్జీవో అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు కె.వి.శివారెడ్డి అన్నారు. ఆదివారం గాంధీనగర్‌లోని ఎన్జీవో భవనంలో నిర్వహించిన పదవీ విరమణ వీడ్కోలు సభలో ఆయన మాట్లాడారు. ఎన్జీవో రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ అధికారుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడిగా, గిరిజన సంఘాల్లో వివిధ స్థాయిల్లో ఆయన అందించిన సేవలు కొనియాడారు. అనంతరం బాలాజీ దంపతులను నాయకులు సత్కరించారు. సంఘం జిల్లా అధ్యక్షుడు ఎ.విద్యాసాగర్, మాజీ ఎమ్మెల్యే పాటూరి రామయ్య, సీపీఎం నాయకులు మధు, సి.హెచ్.బాబూరావు, రిజిస్ట్రేషన్ శాఖ అధికారులు రామారావు, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

బాలాజీ దంపతులను సత్కరిస్తున్న శివారెడ్డి, విద్యాసాగర్, ఏపీఎన్జీవో సంఘ నాయకులు

సౌత్ ఏసీపీ బంగారాజుకు సత్కారం

సీతారాంపురం, న్యూస్‌టుడే: పద్మశాలీయ సంఘం తరపున కోస్తాంధ్ర పద్మశాలీయ సంఘం రాష్ట్ర కార్యదర్శి కోసూరి సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో పలువురు సంఘీయులతో కలిసి విజయవాడ సౌత్ ఏసీపీ బంగారాజుని ఆదివారం ఆయన కార్యాలయంలో సత్కరించారు. సంఘ నాయకులు కొల్లి మాణిక్యాలరావు, త్రిమూర్తులు, వానపల్లి తలియా, చలపతిరావు, రాము, లక్ష్మణ, సూరిబాబు, పలువురు నగర సంఘ నాయకులు పాల్గొన్నారు.

బంగారాజుకు పుష్పగుచ్ఛం అందిస్తున్న సుబ్రహ్మణ్యం, నాయకులు

ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక నేడు

భవానీపురం, న్యూస్‌టుడే: నగరపాలక సంస్థ పరిధిలోని సమస్యలను తెలిపేందుకు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో సోమవారం దరఖాస్తు చేసుకోవాలని కమిషనర్ ధ్యానచంద్ర ఓ ప్రకటనలో తెలిపారు. నగరపాలక సంస్థ పరిధిలోని మూడు జోనల్ కార్యాలయాలు, విజయవాడ నగరపాలక సంస్థ కార్యాలయంలో ప్రజలు సోమవారం ఉదయం పది గంటల నుంచి తమ ఫిర్యాదులను అందించవచ్చని తెలిపారు.

రౌడీషీటర్లకు కౌన్సెలింగ్

నత్యనారాయణపురం, న్యూస్‌టుడే: పోలీసుస్టేషన్‌లో సస్పెక్ట్ షీటర్లు, రౌడీషీటర్లకు సీఐ బాలరాజాజీ ఆదివారం కౌన్సెలింగ్ నిర్వహించారు. ఇప్పటికైనా తమ నడవడికను మార్చుకుని మంచి పౌరులుగా మారాలన్నారు. ఇంకా అదే వృత్తి కొనసాగిస్తే కఠినచర్యలతో పాటు నగర బహిష్కరణ తప్పదని హెచ్చరించారు.

హామీల అమలులో విఫలం: మల్లాది

అజిత్‌సింగ్‌నగర్ (మధురానగర్): రాష్ట్రంలో రౌడీరాజ్యం నడుస్తోందని, కొన్నిచోట్ల కూటమి ఎమ్మెల్యేల అరాచకాల పరాకాష్టకు చేరాయని సెంట్రల్ నియోజకవర్గ వైకాపా సమన్వయకర్త మల్లాది విష్ణు విమర్శించారు. ఆదివారం అజిత్‌సింగ్‌నగర్‌లోని తన కార్యాలయంలో జరిగిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్నికలకు ముందు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయడంలో కూటమి ప్రభుత్వం విఫలమైందన్నారు. లడ్డూ ప్రసాదంలో కల్తీ జరిగిందని భావిస్తే సీబీఐ విచారణకు ఎందుకు వెనుకాడుతున్నారని ప్రశ్నించారు. పశ్చిమ నియోజకవర్గంలో వరద బాధితులపై లాఠీఛార్జ్ బాధాకరమని మల్లాది విష్ణు పేర్కొన్నారు.

గుంటూరు, ఉమ్మడి కృష్ణా ఎమ్మెల్సీ వైకాపా అభ్యర్థిగా గౌతమ్‌రెడ్డి

పామర్రు, న్యూస్‌టుడే: గుంటూరు, ఉమ్మడి కృష్ణా గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా పుంగనూరు గౌతమ్‌రెడ్డిని వైకాపా అధినేత జగన్ ఎంపిక చేశారని ఆ పార్టీ అధికార ప్రతినిధి కైలే అనిల్‌కుమార్ తెలిపారు. ఆదివారం స్థానిక వైకాపా కార్యాలయంలో గౌతమ్‌రెడ్డితో కలిసి ఆయన విలేకరులతో మాట్లాడారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో గౌతమ్‌రెడ్డి విజయానికి పార్టీ శ్రేణులు కృషిచేయాలన్నారు.

కీర్తిలాల్స్ డైరెక్టర్ సూరజ్‌కు అవార్డు

విజయవాడ సిటీ, న్యూస్‌టుడే: నాణ్యమైన వజ్రాభరణాలను అందిస్తూ వినియోగదారుల ఆదరణ, నమ్మకాన్ని పొందడంతో పాటు నూతన డిజైన్లు, నవ్య ఆవిష్కరణలు చేస్తున్న కీర్తిలాల్స్ జ్యువెలరీ డైరెక్టర్ సూరజ్ శాంతకుమార్‌కు ఆల్ ఇండియా జెమ్ అండ్ జ్యువెలరీ డొమెస్టిక్ కౌన్సిల్ ఇచ్చే 'ఐకాన్ ఆఫ్ ది జ్యువెలరీ ఇండస్ట్రీ-2024' పురస్కారం లభించింది. ముంబాయిలోని జియో కన్వెన్షన్ ట్రేడ్ సెంటర్‌లో నిర్వహించిన ఇండియా జెమ్ అండ్ జ్యువెలరీ షో(జీజెఎస్) వేడుకలో పురస్కారాన్ని అతిథులు నుంచి ఆయన అందుకున్నారు. డైమండ్, ఆభరణాల రంగానికి చేసిన సేవలకుగాను పురస్కారం లభించిందని సూరజ్ శాంతకుమార్ తెలిపారు.

అతిథుల నుంచి అవార్డు అందుకుంటున్న శాంతకుమార్

సంగమేశ్వర ఆలయం నిర్మించాలని వినతి

విద్యాధరపురం, న్యూస్‌టుడే: కృష్ణ, గోదావరి నదులను కలిపే ప్రాంతంలో సంగమేశ్వర ఆలయం నిర్మాణం చేయాలని సీనియర్ తెదేపా నాయకులు పద్మశేఖర్ ముఖ్యమంత్రి చంద్రబాబుకు జిల్లా కార్యాలయం వద్ద శనివారం రాత్రి వినతి పత్రాన్ని అందజేశారు. ఇతర ప్రాంతాల్లో నదులు అనుసంధానం చేసిన ప్రాంతాల్లో సంగమేశ్వర ఆలయాలు ఉన్నాయని ఇక్కడ కూడా ఏర్పాటు చేస్తే ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రం అభివృద్ధి చెందుతుందని ఆయన వినతి పత్రంలో పేర్కొన్నారు. కుమ్మరిపాలెం సెంటరులోని టీటీడీ స్థలాన్ని దుర్గగుడికి అప్పగిస్తే భక్తులకు కాటేజీలు నిర్మాణం చేసేందుకు పరిశీలించాలని కోరారు.



ముఖ్యమంత్రి చంద్రబాబుకు వినతి పత్రం అందజేస్తున్న తెదేపా నాయకులు పద్మశేఖర్

రైతులను ఆదుకుందాం

నత్యనారాయణపురం, న్యూస్‌టుడే: రైతు లేనిదే ఆహారం లేదని అన్నదాతను ప్రతి ఒక్కరు గౌరవించి ఆపదలో ఉన్నవారిని ఆదుకోవాలని ఎన్టీఆర్ జిల్లా శ్రామిక్ సత్సంగ్ అధ్యక్షులు, న్యాయవాది వి.గురునాథం అన్నారు. సత్యనారాయణపురంలో ఆదివారం జరిగిన సంఘ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇటీవల జిల్లాలో మృతి చెందిన రైతు కుటుంబాలకు సంఘం తరపున ఆర్థిక సాయం చేయాలని సమావేశంలో నిర్ణయించినట్లు తెలిపారు. సంఘ కార్యదర్శి గౌరీశంకర్, కోశాధికారి శివరామకృష్ణ, కోటేశ్వరరావు, ఫణిశేఖర్, మేఘన తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి

విద్యాధరపురం, న్యూస్‌టుడే: విజయవాడ రూరల్ మండలం అంబాపురం లోని జన్మభూమి రోడ్డులో గుర్తు తెలియని యువకుడి మృతదేహాన్ని రెండవ టౌన్ పోలీసులు ఆదివారం గుర్తించారు. గర్తుతెలియని వాహనం ఢీకొట్టడంతో మృతి చెంది ఉంటాడని పోలీసులు భావిస్తున్నారు. విజయవాడ రూరల్ మండలం వీఆర్వో అరుణాదేవి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు. వయసు 35 ఏళ్లు ఉండొచ్చని, అతడి వంటిపైన నీలంరంగు ప్యాంటు, గళ్లు ఉన్న పొడుగు చేతుల చొక్కా ఉన్నాయని పోలీసులు తెలిపారు.

ఫుట్‌బాల్‌లో సత్తా

పలు పోటీల్లో ప్రతిభ చాటిన బాలికలు

విజయవాడ క్రీడలు, న్యూస్‌టుడే

చదువుతో పాటు క్రీడల్లోనూ చక్కగా రాణిస్తున్నా దుర్గాపురంలోని ఎస్టీపీఆర్ మున్సిపల్ కార్పొరేషన్ స్కూల్ విద్యార్థినులు. ప్రధానోపాధ్యాయిని సూర్యప్రభ, పీడీ వెంకట్రావుల ప్రోత్సాహం, పర్యవేక్షణతో మైదానంలో రోజూ బాల్ బ్యాడ్మింటన్, షూటింగ్ బాల్, ఫుట్‌బాల్ సాధన చేస్తున్నారు. ఇటీవల మొగల్రాజపురంలోని పీబీ సిద్ధార్థ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల మైదానంలో జిల్లా స్కూల్ గేమ్స్ అండర్-19 బాలికల ఫుట్‌బాల్ జట్టు ఎంపిక పోటీల్లో రాణించి స్థానం సాధించారు. వీరంతా ఈ ఏడాది ఆగస్టు 10, 11వ తేదీల్లో చిత్తూరు జిల్లా కుప్పంలో జరిగిన రాష్ట్ర స్థాయి షూటింగ్ బాల్ ఛాంపియన్‌షిప్‌లో తలపడి తమ సత్తా చాటారు. ఏమంటున్నారో వారి మాటల్లో..

పోలీస్ ఉద్యోగంపై గురి
కురిటి వర్షిణి

ఆరో తరగతి చదివే రోజుల్లో స్కూల్‌లో సీనియర్ క్రీడాకారులు బాల్ బ్యాడ్మింటన్ సాధన చేయడం చూసి నాకూ ఆడాలనిపించింది. తల్లిదండ్రులు తిరుపతమ్మ, గౌరినాయుడులు తాపీ పని చేస్తుంటారు. వీళ్లు పర్యవేక్షణలో బ్యాట్ పట్టుకొని ఓనమాలు నేర్చుకున్నా. షూటింగ్ బాల్, 400 మీటర్ల పరుగులోనూ రాణించా. జిల్లా జట్టులో స్థానం సాధించా. ఆగస్టులో జరిగిన రాష్ట్ర స్థాయి సబ్ జూనియర్ షూటింగ్ బాల్ ఛాంపియన్‌షిప్‌లో తలపడ్డా. ఇటీవల జరిగిన స్కూల్ గేమ్స్ అండర్-19 బాలికల ఫుట్‌బాల్ జిల్లా జట్టులో స్థానం సాధించా. రోజూ సాయంత్రం రెండు గంటలు సాధన చేస్తున్నా. పోలీస్ ఉద్యోగం సాధించడమే లక్ష్యం.

తల్లిదండ్రుల ప్రోత్సాహంతో పోటీలకు కసరత్తు
తుంగం నాగ తనిష్క

నేను ఆరో తరగతి చదివే రోజుల్లో సీనియర్ క్రీడాకారులు మైదానంలో రగ్బీ ఆడడం చూసి ఇందులో ప్రవేశించా. తల్లి సంధ్య గృహిణి కాగా.. తండ్రి జగదీష్ ద్విచక్ర వాహన మెకానిక్. నేను కూడా ఆడతానని ఇంట్లో చెప్పగా వారు అంగీకరించారు. వీళ్లిద్దరి ప్రోత్సాహంతో సాధక అడుగులు వేశా. తర్వాత బాల్‌బ్యాడ్మింటన్, షూటింగ్‌బాల్, 100 మీటర్ల పరుగులోనూ సాధన ప్రారంభించా. ఈ ఏడాది ఆగస్టులో కుప్పంలో జరిగిన రాష్ట్ర స్థాయి సబ్ జూనియర్ షూటింగ్ బాల్ పోటీల్లో పాల్గొన్నా. ఇటీవల జరిగిన జిల్లా స్కూల్ గేమ్స్ అండర్-19 మహిళా ఫుట్‌బాల్ జట్టులో స్థానం సాధించా. త్వరలో గుంటూరులో జరిగే పోటీల్లో రాణించేందుకు సన్నద్ధమవుతున్నా. ఇవి కాక మే 10న విడుదలైన 'కృష్ణమ్మ' చిత్రంలో ఫైల్డ్ ఆర్టిస్ట్‌గా చెల్లి పాత్ర పోషించా. పుష్ప-2, జెట్టి వంటి పలు చిత్రాల్లో నటిస్తున్నా. మంచి యాక్టర్‌గా గుర్తింపు తెచ్చుకొని జీవితంలో స్థిరపడాలన్నదే లక్ష్యం.

సాఫ్ట్‌వేర్ ఇంజినీరునవుతా
సంచాన రాజేశ్వరి

తల్లి సత్యవతి నాలుగు ఇళ్లలో పనులు చేసుకుంటూ కుటుంబాన్ని పోషిస్తోంది. నేను స్కూల్‌లో ఆటలు ఆడతానంటే.. సరే అంది. బాల్‌బ్యాడ్మింటన్, అథ్లెటిక్స్ సాధన ప్రారంభించాను. గత ఏడాది సాఫ్ట్ టెన్నిస్, షూటింగ్ బాల్‌ను నేర్చుకొని జిల్లా జట్టుకు ప్రాతినిధ్యం వహించి రాష్ట్ర స్థాయి పోటీల్లో ఆడా. ఈ ఏడాది స్కూల్ పీఈటీ ప్రోత్సాహంతో ఫుట్‌బాల్ సాధన ప్రారంభించా. అతి తక్కువ కాలంలోనే జిల్లా స్కూల్ గేమ్స్ అండర్-19 జట్టుకు ఎంపికయ్యా. చదువులోనూ 85 శాతం మార్కులు వస్తాయి. ట్రిపుల్ ఐటీలో సీటు సాధించి సాఫ్ట్‌వేర్ ఇంజినీరునవుతా.

లారీ యజమానులపై ఆర్థిక భారం

